13/7/51
300196

THE ANDHRA PATRIKA, MADRAS.
ఉత్తమ శైవమత గ్రంథము
పండితారాధ్యచరిత్ర
వెల రు 5-0-0లు, ప్యాకింగ్ పోస్టేజి రూ. 1-5-0.
ఆంధ్ర గ్రంథమాల
పోస్టు బాక్సు 212, మద్రాసు 1.

ఆంధ్రపత్రిక

శ్రీమద్భగవద్గీత
గ్రంథకర్త:
శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావుగారు
అరవ ముద్రణము
వెల రు. 4-0-0 పోస్టేజి రు. 0-10-0
ఆంధ్రగ్రంథమాల, మద్రాసు 1

Regd. No. M, 1118 సంపుటం 38. సంచిక 102 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO. శుక్రవారం 13-7-1951 వెల 1 అణా.

ఎన్నికప్రణాళిక ముసాయిదాపై కార్యవర్గచర్చ ముగింపు

ప్రభుత్వ ఆర్థిక వ్యవసాయాది విధానాలకు ఆమోదం

ఐక్యతా తీర్మానంపై చర్చ లేకపోవచ్చు

బెంగుళూరు, జులై 12: కాంగ్రెసు కార్యవర్గం యీవేళ సమావేశమై ఎన్నికల ప్రణాళిక ముసాయిదాపై చర్చ కొనసాగించింది. ప్రభుత్వ ఆర్థిక విధానము, ప్రజాసామాన్యానికి సంబంధించిన విద్య ఆరోగ్యము, కార్మిక కర్షక ప్రజా జీవనాభ్యున్నతి మొదలుగాగల విషయములు యీ చర్చలో ప్రధానాంశాలైనవి. నేటి యీ చర్చ ధోరణినిబట్టి, కాంగ్రెసు ఆశించే నవభారత సమాజ స్వరూపం స్థూలంగా గోచరిస్తున్నది. చర్చ యీ సాయంత్రంతో ముగియవచ్చు. ఈ నాలుగేళ్లుగా భారతప్రభుత్వం సాధించిన విజయాలను ఎదుర్కొన్న అపజయాలను సమీక్షిస్తూ ప్రధానమంత్రి పండిట్ నెహ్రూ తయారుచేసిన నివేదికను కాంగ్రెసు కార్యవర్గం ప్రొద్దుటి సమావేశంలో ఆమోదించినట్లు తెలుస్తున్నది.

బెంగుళూరు, జులై 12: భారతదేశంలో కాంగ్రెసు నిర్మించదలచుకున్న సమసమాజం ఏరీతిగా వుండాలి అనే విషయమై కార్యవర్గం ఈ వేళ గుల్లీ చర్చలు సాగించింది.

ఈ వేళ ప్రొద్దున జరిగిన సమావేశంలో కార్యవర్గం ఎన్నికల ప్రణాళికలోని ఈ క్రింది విషయాలను గురించి చర్చించింది:—

ఆర్థిక విధానాలు; కంట్రోలు; గ్రామకర్షకులు; రైతుకూలీలు; రైల్వేలు; ప్రభుత్వోద్యోగులు, అవినీతి; విద్య; వైద్యారోగ్యం; పెనుకబడిన తరగతులు, పిల్లలు తరగతులు.

ఆగస్టు 27 వ తేదీన మొదలవుతున్న కాంగ్రెసు ప్రారంభించదలచిన రైల్వే సమ్మెగురించి కూడా సభ్యులు చర్చించి ఎన్నికల ప్రణాళికముసాయిదా [illegible] చేసినట్లు [illegible] సవరణలు ఏవో [illegible] తెలుస్తున్నది.

[illegible] మధ్యాహ్నం 3 గంటలకు [illegible] అవుతుంది. ఎన్నికల ప్రణాళిక ముసాయిదామీద చర్చలు సాయంత్రానికి పూర్తి కావచ్చునని మౌలానా గారికి అనుకున్న ప్రకారం పూర్తి కాకపోతే, కార్యవర్గం మళ్లీ రేపు ప్రొద్దున చర్చలు సాగించవలసివుంటుంది. ఎన్నికల ప్రణాళిక ముప్పొద్దుల సూడుపొద్దు రేపు ప్రొద్దున ప్రకటించబడగలదని తెలుస్తున్నది.

రేపు మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభం అయే ఏ. ఐ. సి. సి. సమావేశానికి చర్చనీయాంశ ప్రణాళిక ఇంకా నిర్ధారణగా నిర్ణయించబడలేదు.

పండిట్ నెహ్రూ నివేదిక చర్చనీయాంశ ప్రణాళికలో మొదటి అంశంగా చేర్చబడుతుంది.

ప్రణాళికలోని ఈ మొదటి భాగాన్ని పండిట్ నెహ్రూ రచించారు. కాంగ్రెసు సాధించవలసిన ఆర్థిక లక్ష్యాలను, అందుకు అవలంబించవలసిన విధానాలను నిర్వచించే ప్రణాళిక ద్వితీయ భాగాన్ని గుల్జారీలాల్ నందాగారు తయారు చేశారు. ఈ రెండవ భాగానికి ప్లానింగు కమీషన్ ప్రణాళిక ప్రాతిపదికగా గ్రహించబడింది.

ప్రొద్దుటి సమావేశంలో కొందరు సభ్యులు, ఎన్నికల ప్రణాళిక ముసాయిదాలో భాషా రాష్ట్రాల నిర్మాణ ప్రస్తావన కూడా తేవాలని కోరినట్లు తెలుస్తున్నది. ఆర్థిక పరిపాలనా సౌకర్యాలను దృష్టిలో వుంచుకొని భాషాప్రయుక్తంగా రాష్ట్రాలను పునర్విభజించాలని, ఈ కార్యక్రమాన్ని అమలు జరిపేందుకు సత్వరమే ఒక పరిశీలన సంఘాన్ని నియమించాలనీ వారు హెచ్చరిక చేసినట్లు తెలుస్తున్నది. అనంతరం గుల్జారీలాల్ నందాగారు రచించిన ఎన్నికల ప్రణాళిక ద్వితీయ భాగాన్ని సభ్యులు చర్చకు తీసుకున్నారు. ఈ ద్వితీయ భాగంలో కాంగ్రెసు ప్రజల జీవన ప్రమాణాన్ని అభివృద్ధిపరచడానికి ఫలానాఫలానా విధానాలను అవలంబించాలంటూ కొన్ని సూత్రాలు (డైరెక్టివ్ ప్రిన్సిపుల్స్) నిర్వచించబడ్డాయి.

ప్రణాళిక ముఖ్యాంశాలు

బెంగుళూరు, జులై 11: ఎన్నికల ప్రణాళిక ముసాయిదాను ప్రధాన మంత్రి పండిట్ నెహ్రూ, ప్లానింగు కమిషన్ ఉపాధ్యక్షుడు గుల్జారీలాల్ నందా కలిసి తయారు చేసినట్లు తెలుస్తున్నది. ఈ ప్రణాళికలో రాదాపు 2500 పదాలు వున్నాయి.

(2-వ పేజీ చూడుడు)

రాష్ట్రప్రధానుల సమావేశం

బెంగుళూరు, జులై 12: వివిధ రాష్ట్రాల ప్రధానమంత్రులూ ఈ వేళ ప్రొద్దున యిక్కడ పండిట్ నెహ్రూతో ఇష్టాగోష్ఠిగా సమావేశమై ఎన్నికల ప్రణాళికగురించీ, రాష్ట్రప్రభుత్వాల విధానాలలో ఈ ఎన్నికల ప్రణాళికవల్ల కలగగల మార్పులు గురించీ ఒకగంటసేపు చర్చలు జరిపారు. సమావేశానికి సేమనల్ ప్లానింగు కమీషన్ ఉపాధ్యక్షుడు గుల్జారీలాల్ నందాగారుకూడ హాజరైనారు. రాష్ట్రప్రధానులు ప్లానింగుకమీషన్ ప్రణాళికను గురించి కూడా చర్చించారు. ప్లానింగు కమీషన్ ప్రణాళికను ఆమోదిస్తూ వి. ఐ. సి. సి. లో అధికారరీత్యా ఒక తీర్మానం ప్రవేశపెట్టబడగలదని తెలుస్తున్నది.

నూనెతగాదా పరిష్కారానికి హారిమన్ సహకారం

ట్రూమన్ ప్రతిపాదనకుపరిష్కారప్రభుత్వఆమోదం

టెహరాన్, జులై 11, పర్షియా నూనె వివాదాన్ని పరిష్కరించటంలో తోడ్పడే నిమిత్తం సంభాషణలకు ప్రెసిడెంట్ ట్రూమన్ పంపదలచిన అవెరిల్ హారిమన్‌ను కలుసుకొనటానికి పర్షియా ప్రధానిమొసాదిక్ నేడు అంగీకరించారు.

ఆయనరాక సంతోషకర మయిన విషయమే నని మొసాదిక్ తననుసందర్శించిన అమెరికన్ రాయబారి గ్రహీకి తెలియజేశారు.

తమపలహాదారు హారిమన్‌ను పోషకారంశాదు టెహరాన్‌కు పంపదలచినట్లు ట్రూమన్ తమసందేశంలో సూచించి ఉన్నాడు. అమెరికావాణిజ్యశాఖా మంత్రిగా పనిచేసిన హారిమన్ ఇటీవల అమెరికాతరఫున చాలా రాజకీయ కార్యాలను నిర్వహించివున్నారు. ఆయన 48 గంటల్లో టెహరాన్ బయలుదేరి పోతున్నట్లు అమెరికన్ అధికారులు నేడు వాషింగ్టన్‌లో ప్రకటించారు.

హారిమన్ నేటిరాత్రి ప్రెసిడెంట్ ట్రూమన్‌తోనూ, విదేశాంగమంత్రి ఎచిసన్‌తోనూ సంప్రదింపులు జరిపారు. ఆయన అర్చాన పర్షియా ప్రధానితోనే సంప్రదింపులు జరిపేదీ లేక బ్రిటిష్ ప్రతినిధులతో కూడా సంప్రదించేదీ లేనిదీ, ఈ సంప్రదింపుల వల్ల తేలిపోగలదని తెలుస్తున్నది.

నూనె తగాదాపై హేగ్ కోర్టు తీర్పును అంగీకరించటమే పర్షియాకు శ్రేయోదాయకమని నచ్చ కెప్పటానికి హారిమన్ ప్రయత్నిస్తారని వాషింగ్టన్ అధికారవర్గాలు తెలియజేస్తున్నాయి.

హేగ్ కోర్టు పరిగణన రద్దుచేస్తూ లోగడచేసిన నిర్ణయాన్ని ఉపసంహరించుకుని, ఆ కోర్టుతీర్పులను పాటించటానికి ప్రధాని మొసాదిక్ అంగీకరించకపోతే అమెరికా అధ్యక్షుని కార్యాలయమూ, విదేశాంగశాఖా, గట్టి నమ్మకంతో ఉన్నవి. అయితే హారిమన్ మధ్యవర్తిత్వంద్వారా సామరస్యం నెరపటానికి పోవటం లేదని అమెరికన్ అధికారవర్గాలు ఉద్ఘాటిస్తున్నారు.

పర్షియా హేగ్ కోర్టు తీర్పును పాటించటానికి అంగీకరిస్తే తమ స్వప్రయోజనాలకు నష్టమే అని పర్షియా ప్రధాని మొసాదిక్ తమకు సందేశం పంపినట్లు అమెరికన్ రాయబారి గ్రహీకి తెలియజేశారు.

పర్షియా నూనెకమిటీ సభ్యుడూ సెనెట్ సభ్యుడూ అయిన అహమ్మద్ మతీన్‌జాఫరీ, మొసాదిక్ హారిమన్‌ను కలుసుకొనటానికి అంగీకరించే ముందు ఒకప్రకటనచేస్తూ "పశ్చిమరాజ్యాలు పర్షియామీద ఇంకొత్తిడిని తీసుకుని వస్తే, అని తీవ్ర పర్యవసానాలకు దారితీసే చర్యలను పర్షియా తీసుకోగలదు" అని హెచ్చరించారు.

"నూనె టాంకర్ అధికారులు ఇవ్వవలసినపరిహారం విషయమై ఒప్పందం కుదరకపోతే, దానినిదూసివేయక తప్పదు. దీనివల్ల పర్షియాకు కొన్ని వేలపౌనులు ఆర్థికచిక్కులు కలిగినప్పటికీ, పర్షియన్ సిబ్బందికిపూర్తి జీతాలు ఇచ్చి నిలిపి వుంచుతాము." అని ఆయన వివరించారు.

అబదాన్‌లో ఆంగ్లో ఇరానియన్ కంపెనీ అధికారులనివసించే భవనాలను నిన్న పర్షియన్ పోలీసులు స్వాధీనపరుచుకున్నారు. ఆవిషయమై నేడు పర్షియా అధికారులకూ, కంపెనీ ప్రతినిధులకూ సంప్రదింపులు జరుగుతున్నవి.

ఆంగ్లో ఇరానియన్ కంపెనీ గ్రూడ్ ఆయిల్ ఎగుమతిరేవు బందర్ మాషూర్‌లోఉన్న కార్యాలయంమీద నేడు పర్షియన్ జెండా ఎగరవేయబడినది.

సమితి ఉపయోగానికి సైన్యాల కేటాయింపు

ప్రధాన కార్యదర్శి ట్రిగ్వీలీ వాఖ్య

లేక్‌సక్సెస్, జులై 11: సమితి ఉపయోగానికిగాను సైన్యాలను కేటాయించ వలసినదంటూ లోగడ సభ్యదేశాలకు చేసిన అభ్యర్థన రద్దు కాలేదని సమితి ప్రధాన కార్యదర్శి ట్రిగ్వీలీ నిన్న ఇక్కడ ప్రకటించారు.

కొరియా యుద్ధ విరమణపై సంభాషణలు జరుగుతున్నప్పటికీ, ఇకముందు సైన్యాల అవసరం ఉంటుందో, ఉండదో ఎవరూ చెప్పలేరని ఆయన అన్నారు.

సమితి ఉపయోగానికి సైన్యాలు కేటాయించడానికి తన యాచనప్రకారం తో కృషిచేయడానికి సంసిద్ధంగా ఉన్నట్లు బ్రాజిల్ నిన్న సమితికేంద్ర కార్యాలయానికి తెలియపరచినది.

పరస్పర భద్రతాసంధి

ఆస్ట్రేలియా, న్యూజీలాండు, అమెరికాలకు అంగీకారం

వాషింగ్టన్, జులై 12: అమెరికా, న్యూజీలాండు, ఆస్ట్రేలియా దేశాలకు పరస్పర భద్రతాసంధిజరుపుకొనడంపై అంగీకారం కుదిరినట్లు నేడిక్కడి అధికారరీత్యా తెలుస్తున్నది.

పసిఫిక్ సంధి ముసాయిదా త్వరలోనే ప్రచురింపబడుతుందని కూడా తెలుస్తున్నది. జపాన్ శాంతి సంధితో పాటుగా కాని, అంతకు ముందుగా కాని ఈ మూడు దేశాలు భద్రతా సంధిపై సంతకాలు చేయవచ్చును. జపాన్‌తో శాంతిసంధి జరుపుకున్న తరువాత జపాన్ దురాక్రమణకు పూనుకొనకుండా నిరోధించ డానికి గాను హామీగా న్యూజీలాండు, ఆస్ట్రేలియాలతో పరస్పర భద్రతాసంధి జరుపుకొనడానికి అమెరికా అంగీకరించినది. ఈ సంధికి కాలపరిమితి కూడా ఉండక పోవచ్చును.

ఎంటర్‌ప్రైజుకాలువప్రాంతంలో బ్రిటిష్‌నౌకఅటకాయింపు, దోపిడీ

ఈజిప్టు సైనికుల చర్య: బ్రిటన్ అధిక్షేపణ

లండన్, జులై 10: ఈజిప్టు కాలువకు సాయుధసైనికబృందం ఎంటర్‌ప్రైజుకాలువ ప్రాంతంలో ప్రయాణంచేస్తున్న 'ఎంపైర్ రోచ్' అనే బ్రిటిష్‌నౌకను ఆపి రేడియోను పగులగొట్టి, పరుపులను దోచుకుని, 24 గంటలదాకా ఆ నౌకను కదలకుండా అటకాయించి వుంచినట్లు బ్రిటిష్‌విదేశాంగ శాఖవారు నేడు ప్రకటించారు. ఈ ఉదంతం జులై 1-వ తేదీనాడు జరిగింది.

ఈ నౌకను అటకాయించి వుంచడాన్ని గూర్చి ఈజిప్టు ప్రభుత్వానికి తమఅసమ్మతిని తెలియజేయవలసిందిగా బ్రిటన్ తన రాయబారి సర్ రాల్ఫ్ స్టీవన్‌సన్‌కు ఆదేశాలు పంపిందని విదేశాంగశాఖ ఉద్యోగి ఒకరు తెలియజేశారు.

ఎంటర్‌ప్రైజు కాలువ సెనాయ్ ద్వీపకల్పందగ్గర గోర్దాన్ రీఫ్‌కు పక్కనుంగా ఈజిప్టు జలాల్లోవున్నా, అంతర్జాతీయ ప్రతిపత్తి దానిపట్ల వున్నట్లు సుస్థిరపడింది. ఎంపైర్ రోచ్ యీ కాలువ మీదుగా జోర్దాన్ రేవు అకాబాకు పోతుండగా ఈ పని జరిగింది అని ఆ ఉద్యోగి అన్నారు.

బ్రిటిష్‌నౌక 'ఎంపైర్ రోచ్' ను ఈజిప్టుసైనికులు అబదాన్ సింధుశాఖలో జులై 1 వ తేదీనాడు నిలుపరించినట్లు, ఈజిప్టు యుద్ధమంత్రి నేడు ఒక ప్రకటన చేసారు. ఆనౌక నిషిద్ధ ప్రాంతాలలోకి పోతున్నది. అచ్చటికి అది పోయివుంటే, దానిమీద చూచిన వెంటనే తీర శతఘ్నులు కాల్పులు సాగించి వుండేవి. సమయానికి వీరు ఆ నౌకను ఆపడం, ఆ నౌక అదృష్టం అని ఆయన అన్నారు.

బ్రిటన్ తెల్పిన అసమ్మతికి ఇది తన వ్యాఖ్యానం అని ఆయన స్పష్టం చేసారు. ఇజ్రాయల్‌తో తమకు ఇంకా పొత్తు కుదరలేదు. కనుక నౌకలు ఇజ్రాయల్‌కు పోకుండా చేసే అధికారం తమకు వున్నదని, ఆదిగాక, ఇట్టి నౌకలను పరిశోధించడం అంతర్జాతీయ న్యాయానికి విరుద్ధం ఎంతమాత్రం కాదని, తమ సైనికులు, ఈ నౌక జోర్దానుకు పోతున్నదని, ఇజ్రాయల్‌కు పోవడం లేదని తెలుసుకొన్న అనంతరం దానిని వదలిపెట్టారని ఆయన వివరించారు.

ఎంపైర్ రోచ్ నౌక ఉదంతాన్ని గూర్చి పార్లమెంటులో మాట్లాడుతూ, బ్రిటన్ ఈ నౌకను ఇట్లా చేసినందుకు తగిన పరిహారం ఇవ్వవలసిందిగా ఈజిప్టును కోరగలదని బ్రిటిష్ విదేశాంగమంత్రి మోర్రిసన్ సూచించ ఉద్దాటించారు.

ఈజిప్టుకు సూయెజ్ పరభరా విషయంలో ప్రత్యేక సౌకర్యాలను కల్పించినదానికి ఇదంతా ఫలితంగా కన్పిస్తున్నదని ఆంధోనీ ఈడెన్ వాపోతూ తూర్పు రాజ్యాలకు ఇట్టి సౌకర్యాలు కల్పించడం వల్ల బ్రిటన్, బ్రిటన్‌తో ప్రపంచ శాంతి గూడా చెప్పలేనిదవడం లేదా అని మూరిసన్‌ను ప్రశ్నించారు.

ఈవిధంగా అవమానం పాలు చేయబడే నౌకలకు సహాయం చేస్తుండుకు అక్కడ బ్రిటిష్ నౌకాబలం తాలూకు నౌకలు వుంచబడగల వన్న హామీ ఇవ్వవలసిందిగా రెజినాల్డ్ మాగెట్ కోరాడు. ఈ మాగెట్ కార్మిక పక్షం సభ్యుడు.

ఈ ప్రశ్నలకు, ఉపప్రశ్నలకు సమాధానం ఇస్తూ, తానే విషయమై నౌకాధిపతితో సమాలోచిస్తున్నా

కొరియా యుద్ధవిరమణ చర్చలు ఫలితోన్ముఖ మవుతున్న సూచన

విదేశీసైన్యాలనిష్క్రమణపరతుఉపసంహారం: చర్చలధోరణిపైసమితి సైనికప్రతినిధులసంతృప్తి

సేవుల్, జులై, 11: కొరియా యుద్ధ విరమణసంధి జరిగే అవకాశాలు 24 గంటలు క్రితం కన్న ఇప్పుడు అధికంగా ఉన్నవని కేసాంగ సంభాషణలలో పాల్గొంటున్న సమితిప్రతినిధి వర్గం వారి సహాయోద్యోగి కర్నల్ జార్జి రూలెక్ నేటిరాత్రి ఇక్కడ ప్రకటించారు.

నేడు కేసాంగులో జరిగిన రెండవ రోజు సంభాషణలను గురించి పత్రికా విలేఖరులకు వివరిస్తూ ఆయన పై విధముగా వ్యాఖ్యానించారు. యుద్ధవిరమణ సంభాషణలు తిరిగి రేపు ప్రారంభం కానున్నది.

అనంతరం సమితి సర్వసైన్యాధ్యక్షుని కేంద్రకార్యాలయం విడుదల చేసిన వివరణికూడా కర్నల్ రూలెక్ ప్రకటనను ధృవపరిచినది. ఎకెండాలో చేర్చే అంశాల ప్రాధాన్యంపై ఉభయ ప్రతినిధివర్గాలకు ఇంకా విభేదాలు ఉన్నప్పటికీ చాలవరకు అంగీకారం కుదిరినట్లు ఆవివరణలో ఉన్నది. రేపు కేసాంగకు వెళ్ళడానికి ఇక్కడి పత్రికా విలేఖరులకు అనుమతి ఇవ్వబడినది. యుద్ధవిరమణ సంభాషణలు సంతృప్తికరంగా కొనసాగుతూ ఉంటేకాని విలేఖరులకు అనుమతి ఇవ్వడం జరుగదని జనరల్ రిడ్జివే లోగడ ప్రకటించారు. అందువల్ల ప్రస్తుతం సంభాషణలు సక్రమంగా నే కొనసాగుతున్నట్లు తలచవచ్చును.

కర్నల్ రూలెక్ ఇంకా ఇలా ప్రకటించారు: "యుద్ధవిరమణ సంభాషణలు అనుకున్నట్లుగా సాగుతున్నవి. ఈసంభాషణలు సఫలం కాగలవని ఆశించవచ్చును. ఉభయ పక్షాల ప్రతినిధులు ప్రస్తుతం ఎకెండాలో చేర్చే అంశాలపై చర్చిస్తున్నారు. రేపుకూడా వాటిపైనే చర్చ జరుగవచ్చు. ఈసమావేశంలో పాల్గొంటున్న ఉభయపక్షాల వారిలో సమితి ప్రతినిధి వర్గ నాయకుడు వైస్ అడ్మిరల్ టర్నర్ జాయ్, ఉత్తర కొరియా సైన్యాధిపతి జనరల్ నామ్ ఇర్ ప్రముఖులుగా గోచరిస్తున్నారు. జనరల్ నామ్ ఇర్ విశేషమైన వ్రతిభకల వారు. దృఢ నిశ్చయం కలిగిన వ్యక్తి. సమావేశాలలో పాల్గొనే టప్పుడు ఆయన జనరల్ రిడ్జివేను తలపుకు తెచ్చాడు. అంతేమాత్రం చేత ఆయన సమావేశాలను తన ఇష్టం వచ్చినట్లు నడిపిస్తున్నాడని తెలపవలసిన పనిలేదు. కేసాంగలో కమ్యూనిస్టులు సైన్యాలు ఉన్నప్పటికీ, సమావేశంలో పాల్గొనే వారిపై ఒత్తిడి చేయడానికి వారు ప్రయత్నించడం లేదు. సమితి ప్రతినిధులు వారికి ఏ విషయంలోను తీసిపోరు. ఉత్తర కొరియనులకు, చైనా సైన్యాధిపతులకు ఎట్టి విభేదాలు ఉన్నట్లు గోచరించదు."

సమితి కేంద్ర కార్యాలయం విడుదల చేసిన వివరణ ప్రకారం ఆ రోజు సమావేశం ఎకెండాలో చేర్చవలసిన అంశాలపై చర్చించింది. ఆ అంశాలు ఇవి: 1. యుద్ధవిరమణ సంభాషణలు జరుగుతున్నప్పటికీ శత్రుత్వాలు ఆగిపోవడం. 2. సైన్యాలు ఉపసంహరణ. 3. యుద్ధవిరమణ పర్యవేక్షణ. 4. యుద్ధవిరమణ తరువాత రాజకీయ సమస్యల పరిష్కారం. 5. యుద్ధఖైదీలు. ఈ అంశాలపై చర్చ జరుగుతున్నదని తెలియజేశారు.

పత్రికా విలేఖరులకు ప్రవేశంపై వివాదం

మున్సాన్ (దక్షిణ కొరియా), జులై 12: మున్సాన్‌నుండి కేసాంగకు వెళ్ళే మార్గంలో సమితి ప్రతినిధి వర్గంవారిని సాయుధ కమ్యూనిస్టు సైనికులు నిలుపుచేసినట్లు సమితి కేంద్ర కార్యాలయం నేడు ప్రకటించినది. పత్రికా విలేఖరులు కేసాంగ రావడానికి కమ్యూనిస్టులు సమ్మతించని కారణంచేత ఈ సంఘటన జరిగినది. అందువల్ల ప్రతినిధి వర్గంవారిని తదితరులను మున్సాన్‌కు తిరిగి పోవలసినదని ప్రతినిధివర్గ నాయకుడు వైస్ అడ్మిరల్ జాయ్ ఆదేశించారు. తత్పరిణామంగా మూడవరోజు యుద్ధవిరమణ సంభాషణలు ప్రారంభం కాలేదు. కమ్యూనిస్టు సైనికులు ఆటకాయించడంలో వైస్ అడ్మిరల్ జాయ్ కమ్యూనిస్టు ప్రతినిధి వర్గనాయకుడు జనరల్ నామ్‌ఇర్‌కు ఈక్రింది సందేశం పంపారు: "అవసరమని నాకుతోచిన పత్రికా విలేఖరులతో మేము కేసాంగ రావడానికి అనుమతిస్తే, అక్కడికి వచ్చి మీతో సంభాషణలు పునః ప్రారంభించడానికి నేను సంసిద్ధంగా ఉన్నాను.

నేను ఎన్నుకున్న ఉద్యోగులు కార్లలో కేసాంగ రావడానికి మీరైనకులు అనుమతించలేదు. అందువల్ల వారిని వెనుకకు తిరిగిపొమ్మని నేను ఆదేశించినాను. ఈసందేశాన్ని ఉదయం 9-30 గంటలకు జనరల్ నామ్ ఇర్‌కు పంపడమైనది.

మానికనూ ధానగా కమ్యూనిస్టులు ఇలా తెలియపరిచారు: "రాయబారాలపై అంగీకారం కుదిరే పర్యంతం పత్రికా విలేఖరులు కేసాంగ సమావేశానికి హాజరు కావడానికి అనుమతించ వీలు లేదు. అట్టి అనుమతి ఇవ్వగలిగిన సమయం త్వరలోనే రాగలదని మేము ఆశిస్తున్నాము. అయితే ఇది ఉభయప్రతినిధి వర్గాలవారి కృషిపైన ఆధారపడి వుంటుంది."

కమ్యూనిస్టు ప్రతినిధి వర్గంవారివద్ద నుండి అధికారరీత్యా వచ్చే సమాధానానికై నిరక్షిస్తు సమితి ప్రతినిధులు ఇంకా మున్సాన్‌లోనే వున్నారు. లెఫ్టినెంట్ జనరల్ రాబర్ట్‌సన్ తిరిగి నేటి వుదయం జనరల్ రిడ్జివేను కలుసుకున్నారు.

(3-వ పేజీ చూడుడు)

జపాన్ సంధిముసాయిదా

50 ఏండ్లుగా సంపాదించుకొన్న ద్వీపసముదాయానికితిలోదకాలు

వాషింగ్టన్, జులై 12: జపాన్ శాంతి సంధి ముసాయిదా నేడు ప్రకటించబడింది. దీని ప్రకారం జపాను గత 50 ఏండ్లలోను సంపాదించిన ప్రాంతాలన్నింటిని మీద తన అధికారాన్ని వదులుకుంటున్నది.

జరిగిన ఈ 50 ఏండ్లలోను జపాను ఫార్మోజా, కొరియా, డెస్కాస్టైన్ దీవులు, క్యూరైల్ దీవులు, దక్షిణ కళాలిక్ ద్వీపము, పరకెల్ దీవులు, ర్యూకు ద్వీప సమూహం (ఇందు ఒకినావా గూడా వుంది.) ఇవి జపాను కారాలైక్ దీవులు, మార్షల్ దీవులు, మరియన్ దీవులు వీటిని సంపాయించింది.

అయితే జపానుకు యీ సంధిలో సైనికంగా గాని, రాజకీయంగా ఆర్థికంగా గాని నిబంధించే పరతులు ఏవీ లేవు. జపానునుంచి విదేశీసైన్యాలన్నీ ఉపసంహరింపలేలు అవుతాయి గాని, జపానుకు ఇష్టమైతే, ఒడంబడికల ద్వారా ఈ సైన్యాలు అద్భుత నిల్వ వచ్చు.

ఈ ఒప్పందం జపాను మీద యుద్ధ నష్టపరిహారాన్ని ఏమీ విధించక పోయినా, దాని తాలూకుగా ఇతర దేశాలలో వున్న ఆస్తులను మిత్ర రాజ్యాలకు సక్రమింపజేస్తున్నది.

జపానుకు సార్వభౌమాధికారాన్ని ప్రసాదిస్తూ, అది ఇతర దేశాలతో వర్తక వాణిజ్యాది సంబంధాలు, స్నేహ సంబంధాలు ఒడంబడికల ద్వారా కొంచుకోవచ్చునని యీ ఒడంబడిక తీరికలో ఉటంకించ బడింది. జపాను సమితిలో సభ్యత్వానికి గూడా దరఖాస్తు పెట్టుకోవచ్చు.

రైల్వేసమ్మెనుఅణచివేయుటకు ప్రభుత్వ నిశ్చయం

ప్రజలప్రాణాలకుఉపద్రవంసహించలేమని రైల్వేమంత్రి హెచ్చరిక

న్యూఢిల్లీ, జులై 11: భారతప్రభుత్వ రైల్వేశాఖా మంత్రి ఎన్. గోపాలస్వామి అయ్యంగారు నేటిరాత్రి రేడియోలో ప్రసంగిస్తూ రైల్వేకార్మికులు చేయదలచిన సమ్మె జరుగకుండా నిరోధించుటకున్నూ, అట్టిసమ్మె జరిగేయెడల దానిని అణచివేయుటకున్నూ ప్రభుత్వము తమకుగల శక్తి సామర్థ్యములనన్నింటిని ప్రయోగిస్తుందని హెచ్చరించారు.

"ఈరైల్వేసమ్మెవల్ల ప్రజలకు సంభవించగల ఉపద్రవమునుండి వారిని రక్షించడానికి జరుపవలసిన చర్యలన్నింటిని జరుపుటకు గవర్నమెంటు నిశ్చయించుకొన్నది. కరువుబత్తెము హెచ్చించుట విషయములో యిప్పుడు తిరిగి చర్చించుటకు ప్రభుత్వము పూనుకొనజాలదు." అని అయ్యంగారు ప్రకటించారు.

జాయింటు సలహా కమిటియొక్క సలహాయంతో ఇటీవలనే ఆనేక వివాదాంశములు పరిష్కరింపబడినవి గనుక పేటి సన్నింటినికూడా యిప్పుడు తిరిగి చర్చించుటకు ప్రభుత్వము పూనుకొనజాలదు. కనుక, యీ కారణమువల్లనే తిరిగి రైల్వేసమితితో సంప్రతింపులను సాగించుటకు సిద్ధపడుటలేదు. అంతేగాని, ప్రభుత్వముయొక్క ప్రతిష్ఠభంగమవుతుందనే కారణంచేతకాదు. ఇదిగాక, యింకా ఏసమేమి వివాదాంశము లున్నదో వాకుబోధపడుటలేదు. ఒకవేళ ఏవైనా ఉన్నట్లయితే, వాటినినాకు తెలియజేయవచ్చు. వాటి విషయమై సంప్రతింపు సంభాషణలను సాగించుటకు నేను సదా సంసిద్ధుడను. ఆహారధాన్యాల రవాణాకు యీ సమ్మెవల్ల భంగం కలుగకుండా హామీ యిస్తామని రైల్వేకార్మికసమితి ఖర్గపూరు సమావేశములో అన్నారు. ప్రజల ప్రాణావసరములకు సంబంధించిన ఆహారవిషయంలో వీరింత నిర్దాక్షిణ్యంగా నిర్దాక్షిణ్యంగా ప్రవర్తించడం దూష్యమని వివేకంగల ప్రతివాడున్ను తప్పక

నెహ్రూ రాష్ట్రపతి కావాలి

బెంగుళూరు, జులై 11: కాంగ్రెసులో కచ్చిత అంతర్విభేదాలను రూపుమాప కలందులకై పండిట్ నెహ్రూ కాంగ్రెసు అధ్యక్షుడవదానిని స్వీకరించాలని కోరుతూ బెంగుళూరు పురపాలకసంఘం కాంగ్రెసుకమిటీ ఈ వేళ ఒక తీర్మానం చేసింది.

కర్నాటక ఏకీకరణ

బెంగుళూరు, జులై 11: మైసూరును ఇతర కన్నడ ప్రాంతాలను ఏకీకరించవలసిందిగా భారత ప్రభుత్వానికి వి. ఐ. సి. సి, కార్యవర్గమూ విజ్ఞప్తి చెయ్యాలని కోరుతూ, కర్నాటక ఏకీకరణ సహాయకసంఘం కాంగ్రెసుకమిటీ ఈ వేళ ఒక తీర్మానం చేసింది.

ప్రదేశ్‌కాంగ్రెస్ కమిటీల ప్రత్యేక ఎన్నికల ప్రణాళికలు

బెంగుళూరు, జులై 11: అఖిలభారత కాంగ్రెసుకమిటీ జాతీయ ఎన్నికల ప్రణాళికను అనుసరించాలనూ, వివిధ ప్రదేశ్ కాంగ్రెసుకమిటీలు తమ తమ ప్రాంతీయ సమస్యలను సమీక్షిస్తూ కొన్ని ప్రత్యేక ప్రణాళికలు రచించవచ్చునని తెలుస్తున్నది.

కలకత్తాలో పోలీసు సోదాలు

కలకత్తా, జులై 11: కలకత్తా పోలీసులు నేడు రివల్యూషనరీ కమ్యూనిస్టు పార్టీ సభ్యుల ఇళ్లమీద దాడులుజరిపి 12 మందికి పైగా అరెస్టుచేశారు. 20 చోట్ల ఒకేసారి సోదాలు జరిపారు.

న్యూఢిల్లీ, జులై 11: మంగళవారం మధ్యాహ్నం ఇచ్చటికి 18 మైళ్ల దూరంలోవున్న అహీయా పరగ్ గ్రామంలో 12 మందితో కూడిన దొంగలసంఘ పట్టపగలు ఒక స్త్రీని ఎత్తుకొనిపోయినారని, 22 వేల రూపాయల ఆస్తిని దోచుకుపోయారనిగ్రామస్తులు పోలీసులకు ఫిర్యాదుచేశారు.

కుట్టుపని స్వబోధిని

కోట్లు, బ్రౌజర్లు, పర్దులు, జాకెట్లు కత్తిరించుకుట్టు కొత్తపద్ధతులు డ్రాయింగులతో గలదు. స్త్రీలు, పురుషులు, బాలికలు యీ గ్రంథము చూచి సులభముగా నభ్యసించుతిరినది. ప్రతి ఎస్టేటువారికిని ముఖ్యముగా కావలసిన పుస్తకము. 92 సేజీలు 40 కొలతలుగల పటములు గల పెద్ద పుస్తకము 1-0-0. పోస్టు ఖర్చులు రు. 0-7-0.

వినోదం బుక్ డిపో.,
82, కృష్ణప్పనాయక్ టాంకు వీధి,
మద్రాసు 1.

గవర్నమెంటు ఎలెక్ట్రిసిటీ డిపార్టుమెంటు

మద్రాసు ఎలెక్ట్రిసిటీ సిస్టం.

బేసిక్ బ్రిడ్జి పవర్ స్టేషన్‌నుండి

బూడిద ఎత్తివేయుటకు సీలువేసిన టెండర్లు, టెండరుదార్ల పేర్లతో సహా మద్రాసు ఎలెక్ట్రిసిటీ సిస్టం సూపరింటెండింగ్ యింజనీరుగారిచే మద్రాసు నం. 157, మౌంటు రోడ్డులో వారి ఆఫీసువద్ద 30—7—51 లేదీ సాయంత్రము 3 గంటలవరకు తీసుకొనబడును. టెండరు, డిపార్టుమెంటు షెడ్యూలులో పంపబడెను. పదరు షెడ్యూలున్ను టెండరు నోటీసున్ను దరఖాస్తుమీద పని రోజులలో యెప్పుడైనను ఉదయము 11 గంటలనుండి సాయంత్రము 3 గంటలవరకు, మద్రాసు ఎలెక్ట్రిసిటీ సిస్టం సూపరింటెండింగ్ యింజనీరు ఆఫీసునుండిగాని, బేసిక్ బ్రిడ్జి పవర్ స్టేషన్ జనరేటర్ సూపరింటెండెంటు ఆఫీసునుండిగాని పొందవచ్చును.

ఏ టెండరునుగాని అన్ని టెండర్లనుగాని ఎటి కారణములను తెలుపకయే నిరాకరించుటకు మద్రాసు ఎలెక్ట్రిసిటీ సిస్టం సూపరింటెండింగ్ యింజనీరు గారికి అధికారము కలదు.

ఏ. ఆర్. నారాయణరావు,
సూపరింటెండింగ్ యింజనీరు.
మద్రాసు ఎలెక్ట్రిసిటీ సిస్టం,
157, మౌంటు రోడ్డు, మద్రాసు.

టెండరు

తిరుమల తిరుపతి దేవస్థానములు,
తిరుపతి.

తిరుపతి టౌన్ రైల్వే స్టేషన్ దగ్గర ఎస్. బి. కాలేజి ఆవరణలో 30-6-1952 తో ఆఖరయ్యే ఒక సంవత్సరముపాటు కాంటీన్ నడుపుటకు సీలువేసిన టెండర్లు పెద్ద రెస్టారెంటు ప్రాపర్టయిటర్లనుండి కోరబడుచున్నవి. టెండర్లు 20-7-51 తేదీలోగా చేరవలెను. మిగతా వివరములను దిగువ సంతకందారునుండి తెలిసికొనవచ్చును.

(సం) సి. అన్నారావు,
కమీషనరు, తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి, 8-7-51.

గంటల పంచాంగం

ఖర సం॥ ఆషాఢ శు॥ నవమి
1951 సం॥ జూలై 13 శుక్రవారం
సూ॥ నవమి రా 8-16 స్వా తె 4-25
వర్జ్యం ప 10-49 ల 12-21 కు.
బు॥ నవమి జూలై 14 శనివారం
శ॥ దశమి సా 6-1 విశా రా 2-44
వర్జ్యం ప 9-37 ల 11-6 కు.



ఆంధ్రపత్రిక

ఓడు లేయిపు యిపుడిరించిన నిరిపి.
యప్రియము తన మనంబున కగు దా
నొరుంకు నవినెయుటకునికి పరాయణము
పరమదర్శవదనుల కెల్ల. (సుభాషితము)

ఖర సం॥ ఆషాఢ శు॥ నవమి
శుక్రవారం

తక్షణ కర్తవ్యము

కాంగ్రెసు కార్యవర్గము ఎన్నికల ప్రణాళికను సిద్ధము చేయుటతో బెంగుళూరు సభల కార్యక్రమములో ప్రధాన అంశము ముగిసిపోయినట్లని చెప్పవచ్చును. ప్రధాని నెహ్రూ నిజేదిక, పంచవర్ష ప్రణాళిక, కాంగ్రెసు ఎన్నికల ప్రణాళికకు ప్రాతినిధిక దానిరచనకు తోడ్పడినది. అ. భా. కాంగ్రెసు సంఘము, దానిని పెద్ద మార్పులు లేకనే ఆమోదించుట తథ్యము.

పోతే ఇక కాంగ్రెసులో ఐక్యతా సాధన సమస్యను మాత్రము పరిశీలించవలసి యున్నది. బెంగుళూరు సమావేశమున ఈ అంశము అత్యంత ప్రాధాన్యత వహించగలదని ఊహాగానములు చేయబడినవి. ఆచార్య కృపలానీ మొదలైనవారు డెమొక్రాటిక్ ఫ్రంటును రద్దుచేసికూడ, కొందరు ప్రసిద్ధ కాంగ్రెసు వాదులతో కిసాన్ మజదూర్ ప్రజా పార్టీని స్థాపించుటచే, ఇంకనూ మరి కొందరు కాంగ్రెసు వాదులు, దానిలో చేరవచ్చుననీ భయపడి కాంగ్రెసులో ఐక్యత సాధించవలెనను నినాదమునకు ప్రాముఖ్యత ఎక్కువ అయినది. అ. భా. కాం. సంఘమునకు పండితనెహ్రూ సమర్పించిన నివేదిక ఈ నినాదమునకు మరింత తోడ్పడినది. అవసరమైన ఒక ప్రత్యేక కాంగ్రెసును కూడ సమావేశపరచి ఈ విషయమును తేల్చవలెనని కొద్దిరోజుల క్రిందట ఆయన చెప్పియుండెను. అందువల్ల బెంగుళూరులో దీనిపైని బ్రహ్మాండమైన వాదప్రతివాదములు జరుగునని అనుకొనిరి. దీనికితోడుగ కార్యవర్గము పున్నిర్మాణము కావలెనని, నెహ్రూ ప్రధాని త్వముతో పాటు కాంగ్రెసు అధ్యక్షతా భారమువహించి, కాంగ్రెస్‌లో ఐక్యతను సాధించి అతని ప్రత్యేక పర్యవేక్షణక్రింద రానున్న ఎన్నికలను జరుపవలెనని కొందరు పార్లమెంటుసభ్యులు, కాంగ్రెస్ ప్రముఖులు బహిరంగముగ బెంగుళూరులో చాటిరి. ఇవన్నీ చూచిన కాంగ్రెసులో ఏదో ఒక పెద్ద తుపాను లేచునట్లుండెను.

కాని నేటివార్తలను చూచిన ఇదంతా టీ కప్పులో తుపానువలె తేలిపోవునట్లున్నది. అసలు ఐక్యతకు సంబంధించిన వ్యవహార ప్రసక్తే రానట్లు నూ, రహస్యసమావేశము ఉండదన్నట్లు సూచింపబడినది. ఇంతకూ డావిడిజరిగి, నెహ్రూ తన నివేదికలోకూడ తరచినతరువాత ఈ విషయమును ఇప్పుడు పదలివేయుటలో గల ఆంతర్యము బోధపడుటలేదు. కారణము లేనైనను, ఈ సమస్యను వాయిదా వేయుక, తీక్షణము పరిష్కరించుట దేశమునకుముఖ్యముగ కాంగ్రెసుకు క్షేమము.

కాంగ్రెసుపై అసంతృప్తి చెంది, కాంగ్రెసును తూలనాడేవారి ప్రవర్తనను గ్రహింపవచ్చును. కాని కాంగ్రెసును అంటిపెట్టుకొని దానిని పగలు రాత్రి తిట్టెడివిధానము ప్రజలలో అయోమయస్థితిని కలుగచేయుచున్నది. కాంగ్రెసు లోపరహితమని చెప్పుటకు వీలు లేదు. పూర్వపౌన్నత్యమునుండి పతనమైనదనుటనిస్సందేహము. కాని కాంగ్రెసును తిట్టెడివారందరు దేవతలనుటకువీలు లేదు. నేడు కాంగ్రెసులో లోపములకు కారణము లేనైనను, అధికార భారమో, లేక ఐక్యతాలోపమో ఏదైనప్పటికీ, కాంగ్రెసు పునర్నిర్మింపబడి, పునర్జీవము కావింపబడవలెను. అది జరుగనిచో కొద్ది మాసములలో రానున్న దేశవ్యాప్త శాసనసభా ఎన్నికలను కాంగ్రెసు ఎదుర్కొనుట కష్టము. ఎన్నికల ప్రణాళిక ఒకటి దేశమునకిచ్చినవుడు, దాని సిద్ధాంతము లందుపూర్తివిశ్వాసమున్నవారే కాంగ్రెసువుండుండి, కాంగ్రెసు ప్రతినిధులుగ నియమింపబడవలసి యున్నది. నేడు కాంగ్రెసు అలా ఏకలక్ష్యముగల వ్యక్తులతోకూడి లేదు. పండిత నెహ్రూ చెప్పినట్లు కాంగ్రెసు ఒకరి కూటముగా నుండకూడదనుమాట నిజము. కాని అన్ని రకములవారికి దానియందు ప్రవేశముండరాదు. తనఆశయములకొరకుదృఢవిశ్వాసముతో వ్యవహరించు సంస్థగ పనిచేయవలెను. కాంగ్రెసునుండి నిష్క్రమించిన వారిని తిరిగి రాబట్టుట సమస్యకాదు. ఉన్న సంస్థను సంస్కరించుటే తక్షణ కర్తవ్యము. పండితనెహ్రూ చెప్పినట్లు విశ్వాసం నెగ్గటం ప్రధానంగాని కేవలం ఎన్నికలునెగ్గుట ప్రధానంకాదు. కాబట్టి కాంగ్రెసు ఆంతరంగిక పరిష్కారమును వాయిదావేయుట శ్రేయస్కరంకాదు. జాతికి ప్రధాన ప్రతినిధి అయిన పండిత నెహ్రూ అందుకు అవశ్యము పూనుకొనుట అవసరము.

రావల్‌పిండికి డా॥ గ్రాహం ప్రయాణము

పాకిస్థానుమంత్రితో సమాలోచనలు జరుపునిమిత్తం

శ్రీనగర్, జూలై 11: కాశ్మీరు వ్యవహారములు పాకిస్థానుమంత్రితో సంభాషించుటకుగాను డా॥ ఫ్రాంక్ గ్రాహం తన సలహాదార్లతో శుక్రవారంనాడు హెలికాప్టరుమీద రావల్పిండికి బయలుదేరి వెళ్లునని డా॥ గ్రాహం కార్యాలయమువారు అధికారికంగా నేడు ప్రకటించారు. ఊరి దాటాలో రోడ్డుమీదవల్లి, యుద్ధవిరమణగీటుకు ఇరువైపులా వున్న ఆశేష సమితి పర్యవేక్షక బృందములను ఆయన కలిసికొని మాట్లాడును. జూలై 17 వరకు ఆయన రావల్‌పిండిలో వుండును.

నేడు గ్రాహం ఎవ్వరితోను సమాలోచనలు జరుపలేదు. కాని ఆతని సైనికసలహాదారు జనరలు డి వర్స్ మేజర్ జనరలు నిమ్మోను కలిసికొని అరగంటసేపు మాట్లాడెను.

గ్రాహం-అబ్దుల్లా సమాలోచనలు

శ్రీనగర్, జూలై 10: నేడు తిరిగి సమితి కాశ్మీర్ మధ్యవర్తి డా॥ గ్రాహం, షేక్ అబ్దుల్లా, ప్రభృతులను కలుసుకొన్నారు.

కాశ్మీర్ ఉపప్రధాని బక్షీగులాం అహ్మద్ గూడా ఈ సమావేశానికి హాజరైనారు.

దాదాపు 100 నిమిషాలసేపు ఈ సమాలోచనలు కాశ్మీర్ సమస్యను గూర్చి కొనసాగాయి.

షేక్ అబ్దుల్లా నేడు డా॥ గ్రాహంకు విందు చేశారు. ఈ విందు పాలమీర్ ఉద్యానవనంలో జరిగింది. దీనికి నవనగర్ జామ్‌సాహెబ్, యువరాజు కరణ్‌సింగ్, కాశ్మీర్ మంత్రులు, జాతీయ మహాసభ కార్యవర్గ సభ్యులు, గ్రాహం అనుచరబృందంలో కొంతమంది హాజరైనారు.

శ్రీ న్యాపతి నారాయణ మూర్తిగారి నిర్యాణం

మదరాసు, జూలై 12: ప్రసిద్ధ ఆంధ్ర రచయిత, పత్రికా సంపాదకులు, రాజకీయాధ్యక్షులు, శ్రీన్యాపతి నారాయణ మూర్తిగారు గతరాత్రి (బి 11-7-51) మద్రాసు జనరల్ హాస్పిటల్ లో మరణించారన్న వార్తను పాఠకులకు తెలియ జేయవలసి వచ్చినందుకు విచారిస్తున్నాం. కొంతకాలముగా వీరు కౌన్సర్ వ్యాధితో బాధపడుతూ చికిత్సలో వున్నారు. నారాయణ మూర్తిగారికి భార్య, ముగ్గురు మగసంతానమూ, ముగ్గురు ఆడసంతానమూ వున్నారు. దుఃఖ నిమగ్నులైయున్న వారి కుటుంబానికి బంధు మిత్రులకూ మా సానుభూతి.

జీవిత సంగ్రహం

శ్రీ నారాయణ మూర్తిగారి జీవితం, ఆమరణాంతం వాఙ్మయ, రాజకీయ రంగాలలో ఎడతెగని మహాసాధన.

జననం: 1897 జూలై 24వ తేదీ ఆబాల్యం విజ్ఞాన దక్షతను సంపాదించు కోవటంలో నిమగ్నులైనారు. 1921 లో పట్టయప్ప కళాశాలలో బి. ఏ. చదువుతూ కాంగ్రెస్ ఆదేశానుసారం, కళాశాలనుంచి బయటికి వచ్చేసి రాజకీయ రంగంలో ప్రవేశించి దేశసేవకు పూనుకున్నారు. కళాశాలనుంచి బయటికి వచ్చిరావటమే గంజాంజిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శిగా ఎన్నికై నిరంతర దీక్షగా పనిచేశారు. 1922 లో 9 మాసములు, 1930 లో ఏడాది, 1932 లో తిరిగి 9 మాసములూ కారాగారశిక్షను అనుభవించారు.

1922 నుంచీ 1935 వరకూ అఖిలభారత కాంగ్రెసు కమిటీ సభ్యులుగా వున్నారు. 1945 లో గంజాం విశాఖపట్నం జిల్లాలతిరుపున కేంద్రశాసన సభకు కాంగ్రెసు అభ్యర్థిగా యెన్నికై 1947 ఆగస్టు 15 వ తేదీన ఆసంస్థ రద్దయిపోయేవరకూ సభ్యులుగా వున్నారు.

1931-35 సంవత్సరాలలో ఆంధ్ర రాష్ట్రకాంగ్రెస్ కార్యదర్శిగా, ఆంధ్రప్రజల మన్ననలకు పాత్రులైనారు.

రాజ్యరంగంలో నిరంతరదేశసేవా దీక్షలో యిలా నిమగ్నులైవుండి కూడా తోడ్తో సవ్యసాచిలా ఆవంకఎత్తిన కలందించక నిరంతర వాఙ్మయ సేవను సాగించుకున్నారు. 1918 లో బరంపురంనుంచి ఆంధ్రవాణి పత్రిక బయలుదేరింది. ఈపత్రికద్వారా తెలుగుదేశం వారి తొలిరచనలను చవిచూచింది. అనంతరం 1936 వాహినిపత్రికకు సంపాదకులైనారు. 1938-42 సంవత్సరాల వరుసు ఆంధ్రప్రభ సంపాదకులుగా పనిచేశారు. అనంతరం 'విజయప్రభ'కు సంపాదకులైనారు. అవసాన దశలో 'జయభారత్' పత్రికా సంపాదకులుగా వ్యవహరించుచున్నారు. 'పాన్‌సుపారీ' ఆనేకీర్తికతో వీరి కలంనుంచి వెలువడిన హాస్యోల్లాసాలు తెలుగుజాతిని నిన్నటి వరకూ మురిపించినై. నేటి నుంచీ అమధురసల్లాపాలు మనకు ఇక వినిపించవు.

టిబెట్టుకు చైనా ప్రతినిధుల ప్రయాణం

కలింపాంగ్, జూలై 11: చైనా పీపుల్స్ రిపబ్లిక్ ప్రతినిధి జనరల్ చాన్ చాంగ్‌పీ ఇతర ప్రతినిధులతో కలిసి ఇక్కడినుంచి గంగ్‌టోక్ మీదుగా యాటంగుకు బయలుదేరారు. వీరిని తీసుకుని రావటానికి దలైలామా పంపిన ఫరీద్ సాంగ్ జిల్లా మేజస్ట్రీటు వీరి వెంటఉండి తీసుకుని పోతున్నారు.

సస్యాభివృద్ధిప్రణాళికలు

చెన్నపట్నం, జూలై 12: కేంద్రప్రభుత్వ ఆహారశాఖ ఉపమంత్రి తిరుమలరావుగారు ఇవాళ మద్రాసు ప్రభుత్వ వ్యవసాయమంత్రి ఇతర ఉద్యోగులతోను సస్యాభివృద్ధి ప్రణాళికలను గూర్చి చర్చించారు.

రాజధానియందు సాగుచేయటానికి అనువైన బంజరుభూములను మదరాసు ప్రభుత్వంవారు ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వంలాగున స్వయంగా సాగుచేయించి సస్యాభివృద్ధి గావించవచ్చునని ఇండియా ఆహారశాఖ ఉపమంత్రి శ్రీయం. తిరుమలరావుగారు సలహా యిచ్చారు. మదరాసు ప్రభుత్వంవారు పైదేటు కృషీవలులకు బుల్‌డోజర్లు మొదలగు యంత్రపరికరాలు సగి బంజరుభూముల సాగువిషయంలో సహాయం చేస్తున్నట్లు అధికారులు బదులు చెప్పారు.

మదరాసు, జూలై 12: పరిశ్రమల మంత్రి శ్రీ సి. పెరుమాళ్ స్వామిరెడ్డి గారు ఇవ్వాళ కారులో బెంగుళూరుకు వెళ్లారు. జూలై 16వ తేదీకి తిరిగి వస్తారు.

కాంగ్రెస్ కార్యవర్గచర్చ

(1-వ పేజీ తరువాయి)

కడచిన నాలుగేళ్ల అనుభవాన్నీ, దేశంలో వివిధ రంగాలలోను వచ్చిన మార్పులనూ పురస్కరించు కొని కాంగ్రెసు ఈ ప్రణాళికలో తన విధానాలను పునర్నిర్వచించింది.

దేశ ఆర్థిక సమస్యలను గురించి ప్రస్తావిస్తూ, ప్రజలు తిండికీ బట్టకూ లేక నివసించడానికి ఇల్లులేక నానా ఇబ్బందులు పడుతున్నారనీ, ప్రజల జీవన ప్రమాణాన్ని అభివృద్ధి చేయడానికి పనికివచ్చే ప్రాథమికపని నిర్వహణకు అగ్రస్థానం ఇవ్వటం ఆవశ్యకం అనీ, ఎన్నికల ప్రణాళికలో ఉద్ఘాటించబడినది.

కౌంధరీకుల పునరుద్ధరణ, పరిపాలనా వ్యవస్థ సంస్కరణ, సైన్యాలను జాతీయం చెయ్యటం, పాకిస్తాన్ కల్పిస్తున్న చిక్కులు ఈ మొదలైన విషయాల గురించి కూడా ఎన్నికల ప్రణాళికలో స్థూలంగా చర్చించబడినది. న్యాయ సమ్మతమైన శాంతియుతమైన మార్గాలద్వారా సహకార ప్రజాస్వామ్య రాజ్యాన్ని సృష్టించడం (కో ఆపరేటివ్ కామన్వెల్త్) అందరికీ సమానావకాశాలు కల్పించటం ఇవే కాంగ్రెసు లక్ష్యాలనీ, పరమ జంపు రోగమించాలన్నా, ప్రజలకుశాంతిసౌఖ్యాలనుసమకూర్చాలన్నా, మతిపక్షపాత విరహితమైన లౌకిక సూత్రాలమీదనే రాజ్యచక్రాన్ని నడపటం ఆవశ్యకమనీ ప్రణాళికలో మరలద్ఘాటించబడింది.

గాంధీమహాత్ముడు నిర్వచించిన నైతిక సూత్రాలను త్రికరణయా అనుసరిస్తేనే దేశానికి క్షేమం వుంటుంది; భారతదేశం భగవన్నిర్దిష్టమైన తన ఉజ్వల భాగధేయాన్ని అందుకోవాలంటే, తాను కామిస్తున్న లక్ష్యాలను సాధించాలంటే, ఇంతకంటే వేరే రాంతిరం లేదనీ ప్రణాళిక హెచ్చరిక చేస్తున్నది.

ప్లానింగు కమిషన్ తయారుచేసిన ప్రణాళికను కాంగ్రెసు ఆమోదిస్తున్నదనీ ఈప్రణాళికను నిర్వహించటంలో ప్రజలు శాయశక్తులసహకరించాలనీ విజ్ఞప్తి చేయబడింది. దేశం ఆర్థికంగా అభివృద్ధి కావాలంటే ముందు గ్రామ ప్రాంతాలను బాగుచేయాలనీ, ప్రభుత్వం జమీందారీ జాగీర్దారీ విధానాలను రద్దు చెయ్యటంవల్ల దేశ ఆర్థికాభివృద్ధికి దృఢమైన పునాదిని నిర్మించిన దైందనీ, ఎన్నికల ప్రణాళికలో పేర్కొనబడినది. ఇకముందు గ్రామ ప్రాంతాల ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి చేయడానికి సహకార వ్యవసాయ విధానాన్ని అవలంబించటం అవసరమనికూడనూచించబడింది. దేశం అంతటా చిన్న ఎత్తు పరిశ్రమలను కుటీర పరిశ్రమలను స్థాపించి, పనిపాటులు లేని వ్యవసాయ కూలీలకు తద్వారా జీవనోపాధి కల్పించాలని, ఈ పరిశ్రమల నిర్వహణకై ప్రభుత్వం ఆర్థికంగా సహాయం ఇవ్వటమే కాక సాంకేతికమైన సలహాలు కూడా ఇవ్వాలని ఎన్నికల ప్రణాళికలో సూచించబడింది. పోతే, పరిశ్రమలను జాతీయం చేయటం గురించి ఎన్నికల ప్రణాళిక రచయితలు చెప్పిందేమిటంటే, ఈ విషయంలో కాంగ్రెసు ఇదివరకే తన విధానాన్ని నిర్వచించి వుంది. ఇదే సరియైన మార్గం అని మా అభిప్రాయం. కొన్ని ప్రధానమైన పరిశ్రమలను మాత్రం ప్రభుత్వం వశపరచుకొని తిక్కిన వాటిని ప్రైవేటు యాజమాన్యానికి వదిలి వేయాలి. కాని ఆ ప్రైవేటు పరిశ్రమలు అవలంబించే వాటిలో కూడ పూర్తి స్వాతంత్ర్యం ఎన్నటికీ పనికిరాదు. పరిశ్రమదారులకు నిరంతరకూలీ మైన స్వాతంత్ర్యం ఇవ్వటం ప్లానింగుకు ప్రతిబంధకం అవుతుంది. కాబట్టి దేశంయొక్క సమష్టి యోగక్షేమాలకు హానికలగని విధంగా ప్రైవేటు పరిశ్రమదారుల క్రియాస్వాతంత్ర్యాన్ని పరిమితం చేయడం అవసరం.

ముఖ్యంగా ధరల పెరుగుదలవల్ల నే దేశఆర్థికపరిస్థితి ఇటీవల మరీ దిగనాసిల్లి పోయిందనీ, జీవితావసరవస్తువుల ధరలను కంట్రోలు చేయటమేకాక అవి అందరికీ సమంగా పంపకం అయేట్టు చూడటం అవసరం అనీ ప్రణాళికలో హెచ్చరిక చేయబడినట్లు తెలుస్తున్నది. ధరలను వీలైతే తగ్గించడానికి కాకపోతే, కనీసం ప్రస్తుతం వున్న స్థాయిలో అయినా స్థిరీకరించ ప్రయత్నించటం అవసరం; ధరలను కంట్రోలు చెయ్యటంతోపాటు వస్తువులు సక్రమంగా పంపకం అయ్యేట్టు చూసే బాధ్యతను కూడా ప్రభుత్వం వహించటం అవసరం అని ప్రణాళికలో నొక్కి చెప్పబడింది.

వస్తువుల సప్లయి అభివృద్ధి అయేవరకు కంట్రోల్సు కొనసాగించి తీరాలని ప్రణాళిక రచయితలు అభిప్రాయపడ్డారు.

ఉక్కు, రసాయన పరిశ్రమలు మొదలైన కొన్ని రకాల భారీ ఎత్తు పరిశ్రమలను ముందుగా సెలకొల్పాలనీ, కార్మికుల జీవన ప్రమాణాలను అభివృద్ధిచెయ్యాలనీ, ఉద్ఘాటించడమైనది.

ప్రభుత్వోద్యోగులలో అవినీతిని లంచగొండితనాన్ని అరికట్టేందుకు తగిన వ్యవస్థను ఏర్పాటు చేయగలమని కూడా ఎన్నికల ప్రణాళికలో హామీ యివ్వటం అయింది. ఒక్క పరిపాలనావ్యవస్థలోనే గాక ఇతర రంగాలలో కూడా అవినీతిని నిర్మూలించటానికి తీవ్రమైన కృషి జరగాలని వారు సూచించారు.

ప్రస్తుతవిద్యావిధానంలో వున్నలోపాలను సంస్కరించటం అవసరం అనీ, విద్యార్థులకు క్రమశిక్షణ నచ్చేలా అలవర్చటం విద్యాబోధనయొక్క ప్రధాన లక్ష్యం అయి వుండాలనీ, ప్రజారోగ్యమూ విద్యా ఇవే సమాజంయొక్క అభివృద్ధికి ముఖ్య సాధనాలనీ, ఉద్ఘాటించినట్లు తెలుస్తున్నది.

విదేశాంగ వ్యవహారాలలో భారతదేశం స్వతంత్రవిధానం అవలంబిస్తూ అన్ని దేశాలపట్ల మైత్రి నెరపుతూ వున్న పద్ధతి ప్రశంసనీయంగా వుందనీ, పాకిస్తాన్‌తో సామరస్యంకుదుర్చుకోవడానికి భారతప్రభుత్వం ఎంత ప్రయత్నించినా, పాకిస్తాన్ విముఖత్వం ప్రదర్శిస్తూ, ఈ ప్రయత్నాలను నిరర్థకం చేస్తున్నదనీ, ప్రణాళికలో పేర్కొనబడింది. విషమపరిస్థితులో వున్న ప్రపంచంలో తన పలుకుబడి వుపయోగించి ఏదైనా సత్కార్యం సాధించగలగాలి అంటే భారతదేశం ముందు ఆంతరంగికంగా వికృతి నెలకొల్పుకొని బలసంపన్నం కావటం ఆవశ్యకమని ఎన్నికప్రణాళికా రచయితలు హెచ్చరిక చేశారు.

నిన్నటి కార్యవర్గ సమావేశ వివరాలు

ప్రపంచంలోని నిఖిల దేశాలతోను శాంతి సామరస్యాలు నెరపాలన్న భారత ప్రభుత్వ విదేశాంగ విధానాన్ని కార్యవర్గం బలపరచింది. కాశ్మీర్ విషయంలో భారత ప్రభుత్వం అవలంబిస్తున్న దృఢవైఖరిని కూడా కార్యవర్గం హృదయపూర్వకంగా ఆమోదించింది.

పోపులిస్టుపార్టీ ప్రజాపార్టీల విషయంలో పండిట్ నెహ్రూ చేసిన సూచనలను, కొన్ని నిర్దిష్ట కార్యక్రమాలలో పై రెండు పార్టీలతోను కాంగ్రెసు సహకరించి పనిచేయడానికి అవకాశమున్నదన్న ఆయన వాదనను, కార్యవర్గ సభ్యులు జాగ్రత్తగా పరిశీలించారు. పండిట్ నెహ్రూ ఈ సూచనలతో కార్యవర్గ సభ్యులు సర్వసామాన్యంగా ఏకీభవిస్తున్నట్లు తెలుస్తున్నది.

పండిట్ నెహ్రూ తయారు చేసిన నివేదికను ఆమోదించవలసిందిగా కోరుతూ కార్యవర్గం ఏ. ఐ. సి. సి. సమావేశంలో ఒక తీర్మానాన్ని ప్రతిపాదించగలదని తెలుస్తున్నది. ఏ. ఐ. సి. సి., రహస్య సమావేశం జరుపుతుందా జరపదా అన్నది యింకా నిర్ధారణకాలేదు. ఆర్థిక వ్యావసాయిక సమస్యలను గూర్చి చర్చిస్తూ, కార్యవర్గసభ్యులు జమీందారీ జాగీర్దారీ విధానాలనురద్దుచేయడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలను ఏకకంఠంతో ఆమోదించునట్లు తెలుస్తున్నది. ప్రభుత్వానికి అన్నిటికంటే వ్యావసాయిక అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా వుండాలని కార్యవర్గ సభ్యులు అభిప్రాయపడ్డారు.

కార్యవర్గ సభ్యులలో కొందరు సహకార వ్యవసాయాన్ని ప్రవేశపెట్టాలని సూచించగా, మరికొందరు రైతులకు స్వంత ఆస్తులు వుండడమే శ్రేయస్కరమనీ, మన దేశ కాలపరిస్థితులకు ఉమ్మడి వ్యవసాయం పనికి రాదనీ, వాదించినట్లు తెలుస్తున్నది. స్వంతి భూమిలేని వ్యవసాయ కూలీలకు చిన్న ఎత్తు పరిశ్రమల ద్వారాను కుటీర పరిశ్రమల ద్వారాను జీవనోపాధి కల్పించాలని కమిటీ కోరింది.

వెలగాలపాయలో పోలీసు కాల్పులు

ఇద్దరు మలబారు పోలీసులపై హత్యాభియోగం

కర్నూలు, జూలై 11: ఈ 5వ కంఠం తాలూకా వెలగాలపాయ గ్రామంలో ఇద్దరు అన్నదమ్ములను వారిబ్రాతిని కాల్చి చంపిన నేరానికి యిద్దరు మలబారు స్పెషల్ పోలీసులపై కేసు రిజిస్టరైంది. ఈ విషయాన్ని డి. ఎస్. పి., కె. వెంకటరామన్ గారు పి. టి. ఐ. విలేకరికి వల్లడించారు. దుర్ఘటన జరిగిన తావున తక్షణమే తాను, డి. ఐ. జి. కలెక్టరు గార్లుకలసి దర్యాప్తులు జరిపించారనీ, తత్ఫలితంగా యీ యిద్దరు మలబారు పోలీసులపై హత్యాభియోగాన్ని మోపటం జరిగిందని వెంకట్రామన్ గారు చెప్పారు.

ఆ గ్రామంలో పోలీసు కాల్పులు జరిగిన వైనాన్ని గురించి ఆడుగగా అధికారి దిగువ విషయాలు తెలియచేశారు. కమ్యూనిస్టు దాడులు జరుగకుండా చూసేందుకు మొత్తం 80 గ్రామాలలో మలబారు పోలీసుల జట్లు పహారాలో వున్నారు. వెలగాలపాయ గ్రామస్థులకు యీ పోలీసుల ఆధిక్య సంబోధనలు కటువుగాతోచి రాళ్లు కర్రలు పుచ్చుకుని వారిపై తిరుగబడ్డారు. ఇద్దరు పోలీసులను బండగా కొట్టారు. వారిలో ఒక హవాల్దారుకు స్పృహతప్పి పోయింది. మరి యిద్దరు పోలీసులు గాయపడ్డారు. మిగిలిన వారంతా వెంటనే తమ తుపాకులు ఆయుధాలు వున్న గ్రామచావడికి పరుగెత్తి, వాటితోకూడా తిరిగి వచ్చి మాచేసరికి గ్రామస్థులంతా తలా ఒక దిక్కుగా పారిపోతున్నారు. వారి వెంటబడి తరుముతూవుండగా ఒకపాళెముండు ఒక ముసలి వాడు పోలీసులకు కనిపించాడు. అతనిని పోలీసులు తుపాకి మడమతో పొడిచి అతని ఎడమచేతి బొమికను విరుగగొట్టారు. తక్షణం ఆపాళెంలో వున్న ముసలివాని కొడుకు, యిద్దరు అన్నదమ్ములు బయటకు వచ్చారు. మలబారు పోలీసులు ఆముగ్గురినీ కాల్చివేశారు. ఇంకా దర్యాప్తులు సాగుతున్నాయి.

కొరియా యుద్ధవిరమణ సంప్రదింపులు

(1-వ పేజీ తరువాయి)

వల చేసిన వివరణి రీత్యా సంభాషణలను గురించిన వివరాలు రహస్యంగా ఉంచాలనే నిశ్చయంలోనే జనరల్ రిడ్జివే ఉన్నట్లు గోచరిస్తుంది. చేసిన రెజిలేషన్ మొదటి రోజు సంభాషణలను గురించి సవివరంగా ప్రకటించినప్పటికీ ఈ విషయంలో రిడ్జివే వైఖరిలో మార్పులేదు. సమితి బలగాలలో ఇంకా ఇలా ఉన్నది. చర్చి నీయాంశాలపై ఉభయ పక్షాలవారికి చాల వరకు అంగీకారం కుదిరినది. సమావేశంలో నాతావరణం పరస్పరం ఒండొరుల వైఖరిని తెలుసుకోవడానికి కొంతదమిచ్చేదిగాఉన్నది. ఈప్రకటన ననుసరించి, కొరియా నుంచి విదేశీయ సైన్యాలు ఉపసంహరింపబడాలనే ప్రతిపాదనను కమ్యూనిస్టులు ఉపసంహరించుకున్నట్లు గోచరిస్తుంది. ఈ ప్రతిపాదన రాజకీయ సంబంధమైనదని సమితి ప్రతినిధులు నిన్న అధిక్షేపించారు. ప్రతినిధుల లాకహోళలపై, వార్తలు సంపడంపైనో ఉన్న నిర్బంధాలు తొలగించే విషయంపై నేటి సమావేశంలో అంగీకారం కుదిరినదని కూడా సమితి వివరణిలో ఉన్నది. "దాదాపు 20 మంది పత్రికా విలేకరులు రేపు కేసాంగుకు రావడానికి కమ్యూనిస్టులు సమ్మతించారు. రాయబారులు జరుగుతున్న ప్రదేశంలో వారు ప్రవేశించవచ్చును. కాని సంభాషణలు జరిగే గదిలో ప్రవేశించడానికి మాత్రం వీలులేదని ఆవివరణిలో ఉన్నది.

కొరియా యుద్ధ విరమణ సంభాషణలపట్ల నిరసన ప్రదర్శించేనిమిత్తం దాదాపు 30 వేల మంది కొరియనులు ఈరోజున సేవ్‌ల్ వీధులలో ఊరేగింపు జరిపారు. వారి వ్యతిరేక ప్రదర్శనం శాంతియుతంగానే జరిగినది. ఈరోజంతా కొరియాలోని ఇతర నగరాలలో కూడా వ్యతిరేక ప్రదర్శనాలు జరిగినవి.

కొరియాలోని కామన్వెల్తు సైన్యాల అధిపతి లెఫ్టినెంట్ జనరల్ సర్ హరోల్డ్ రాబర్ట్‌సన్ ఈరోజున విమానంలో మున్సాన్ చేరుకుని జనరల్ రిడ్జివేతో 1½ గం సేపు సంభాషణలు జరిపారు.

"తటస్థ ప్రాంతం" ఏర్పాటు

వాషింగ్టన్, జూలై 11: రేఖ వద్ద అక్షాంశరేఖ ఇరువైపులా "తటస్థ ప్రాంతం" ఏర్పాటు చేయాలంటూ కమ్యూనిస్టులు చేసిన ప్రతిపాదనను కొరియాలోని సమితి సైన్యాధిపతులు ప్రతిఘటించ గలరని ఇక్కడి సైనిక పరిశీలకులు చెబుతున్నారు. ప్రస్తుతం అక్షాంశరేఖకు ఉత్తరంగా 20 మైళ్ళ వరకు ఉన్న ప్రదేశం సమితి బలాల ఆక్రమణలో ఉన్నది. పశ్చిమ రంగంలో మాత్రమే అక్షాంశరేఖ దిగువ వరకు కమ్యూనిస్టు సైన్యాలు ఆక్రమించుకుని ఉన్నవి. అక్షాంశరేఖకు ఉత్తరంగా "తటస్థ ప్రాంతం

ఆ ఆరోగ్యమైన యౌవన వికాసము మీ రెల్లప్పుడు కలిగియుండవచ్చును!

క్రొత్త సువాసన గల కాంతి సబ్బు స్నానమును ఆనంద మయ మొనర్చి చర్మమును చల్లగాను తాజాగాను వుంచును.

కాంతి కేవలం ఒక టాయిలెట్ సబ్బే కాదు. ఎల్లప్పుడు నిలిచి యుండవలె నని మీరు యిష్టపడే ఆ ఆరోగ్యమైన యౌవన తనూ వికాసమును సమకూర్చును.

స్వస్తిక్ వారి

కాంతి

టాయిలెట్ సబ్బు

స్వస్తిక్ వారిచే వారి సోప్ ఫ్యాక్టరీలో తయారుచేయబడినది. ఏషియాలో ఇటువంటి ఫ్యాక్టరీ యిదియొక్కటే

స్వస్తిక్ వారి ప్రాడక్టులలో కొన్ని
మాయా బ్యూటి సోప్
777 గుడ్డం సబ్బు
స్వస్తిక్ సువాసన ఆయిలు
స్వస్తిక్ బొషర ఆయిలు
గోవారిజ్ బ్రాండ్ వనస్పతి

స్వస్తిక్ ఆయిల్ మిల్సు లిమిటెడ్, వాడాలా, బొంబాయి.

బెంగుళూరు సిటీ.	మదరాసు.	దేవాంగిరి.
అర్కాట్ శ్రీనివాసారావిరోడ్డు మదుర.	14. స్ట్రింగర్సు వీధి. బ్రాడ్వే	మండిపేట. కొట్టాల.
నెం. 13, నాల్తురత్తై స్ట్రీట్ హైదరాబాద్ (దక్కన్).	20/125. బాంబూ వీధి. విశాఖపట్టణం.	తర్వెట్టి రోడ్డు. మెంగుళూరు.
నం 2, బ్లాక్ 4. పాతహెచ్ ఉస్మాని సుల్తాన్‌బజార్	20/165, నిరేష్ దాలయ్య రోడ్డు.	

కుటుంబ ఆహారము డాల్డాతో వండబడాలని నా భర్తగారు పట్టుపట్టుతారు-మా ప్రతిదిన శక్తిని తిరిగితెచ్చుకొనుటకు అది సహాయపడును!



సరియైన ఆహారములో చక్కని కాలసిన కొవ్వు పదార్థములను ఇమ్మని

HVM. 142-X80 TL

ధాతువర్ధని

శుక్లనష్టమునకు ప్రశస్తమైనది. కాళ్లు నొప్పులు, బలహీనత, గుండెదడ, మేహములు, నిస్త్రాణ, అతిమూత్రం మొ॥ అందించి ఇంద్రియమును వృద్ధిపరచి అధిక సంభోగశక్తినిచ్చును. వీసా రు. 4-12.

వైద్య దూబలుంట గ్రంథమ్యాన్యాం

ఇండియన్ మెడికల్ హౌస్

బకింగ్ హాంపేట - విజయవాడ. 2.

(ఆర్మీ బూకీను వద్ద)

(మహాలవ్యాధి) హస్తదివారజలకు॥ సుఖ మార్గము. ఉద్యోగస్థులకు చాలా విలువైనది, గంటలలోగుణం॥ "మహాలాక్షి" 100 కేప్సిల్సు వెల రు. 10/-. పోస్టు ఖర్చులు ఒకటిరూ. విడిగా పంపబడవు. లలితా మెడికల్ స్టోర్సు, రాజమండ్రి.

కౌశ్మీరు శాస్త్రి

ఇంటులో మీకు తెలియని అనేక రహస్యము లున్నవి. శాంబిలుకు నేడే వ్రాయండి. ఖరీదు రు. 0-12-0 మాత్రమే, మూడు రోజులలో హిందీ నేర్చుకోటానికి "సెల్ఫు హిందీటీచరు" దొరకును. ఖరీదు రు. 2-8-0 మాత్రమే.

Indian Book Depot, (A. P. M.)
Azad Nagar, Amritsar.

గనోక్వెస్

అన్నిసెగలకు గంధులకు గుణము

ఈశేరి పార్శ్వశేరాజమండ్రి

ఆదాయపు ఎగవేత సమాచార సేకరణ

ప్రత్యేక పరిశోధక శాఖనియామకం: త్యాగి ప్రకటన

కోయంబత్తూరు, జూలై 10: రాబడి పన్నుకట్టే ఆసామీలతో వ్యవహరించేటప్పుడు గౌరవ మర్యాదలతో వ్యవహరించనట్లు సిందిగా దేశంలో ఇనకంటాక్సు ఉద్యోగులందరికీ తాఖీదులు అందజేయబడినట్లు కేంద్ర ఆర్థిక ఉపమంత్రి శ్రీ మహావీర్ త్యాగి నేడిన్నట్ట వల్లడిచేశారు. అనుమానం పెట్టుకొని, వారితో అదోరకంగా వ్యవహరించే పూర్వపు విధానం దీనితో రద్దయిపోయింది.

అయితే ఆసామీలు లెక్కలను తయారుచేసికొని ఆడిట్ చేయించి, వేళకు సక్రమంగా రూపడం చేర్చుకోవాలని, అందువల్ల అటు వారికి, ఇటు ప్రభుత్వానికి కూడా కాలం కలిసిరాగలదని ఆయన విశదంచేశారు.

వ్యాపారం చేసుకుంటూ, రాబడి పన్ను ఎగగొట్టటం పద్ధతిగా పెట్టుకొన్నవారినిగూర్చి తగిన సమాచారాన్ని సేకరించడానికి గాను ఇనకంటాక్సు ఉద్యోగులు, ఇన్‌స్పెక్టర్లతో గూడిన ఒక పరిశోధక శాఖను ప్రభుత్వం నెలకొల్పిందని, వీరి పరిశోధన వల్ల దేశంలో సెలుకు 9 వేల మంది చొప్పున పన్నులు ఎగగొట్టే ఆసామీలు బయటపడుతున్నారని శ్రీ త్యాగి వెల్లడిచేశారు.

కోయంబత్తూరు భారత వాణిజ్య మండలివారు సమర్పించిన మెమొరాండంకు ప్రత్యుత్తరం ఇస్తూ ఆయన ఈ విషయాలను తెలిపారు. ఈ మెమొరాండంలో ఆ వాణిజ్య మండలివారు పెట్టుబడుల పరిశ్రమలకు ఎందుకులభ్యం కావడంలేదో వివరిస్తూ, అందుకు పన్నులుభారంగా వుండటం ఒక కారణంగా పేర్కొన్నారు. పరిశ్రమలను జాతీయం చేస్తారన్నభయం, కార్మిక చట్టాలవలన అసమానాలు గూడా ఇందుకు కారణాలేనని, ఈ భయాలను, అనుమానాలను తొలగిస్తే, పెట్టుబడులు ముందుకు రాగలవని వారు ఈ మెమొరాండంలో పేర్కొన్నారు.

ఇచ్చటనే జరిగిన పారిశ్రామిక ప్రదర్శనంలో మాటలాడుతూ, ఉత్పత్తికి దోహదం ఇస్తూ, పరిశ్రమలలో ప్రవేశించి అందరికి ఉత్సాహం కలిగే విధంగా వ్యవహరించడమే ప్రభుత్వ విధానం అని ప్రభుత్వం పరిశ్రమలు, వాణిజ్యం అభివృద్ధి పొందే విధంగా తన ఆర్థిక విధానాన్ని సంతరిస్తూ వుంటుందని ఆర్థికశాఖ ఉపమంత్రి పేర్కొన్నారు. ధరలను అదుపులో వుంచడంలో ప్రభుత్వం కృతకృత్యం కాగల్గినదని, ఇప్పుడు కొరియా యుద్ధం అంతమయ్యే చిహ్నాలు కన్పిస్తున్నాయి కాబట్టి ధరలు ఇంకా తగ్గవచ్చునని, ఆయన అన్నారు. ఆహార ధాన్యాలమీద కంట్రోళ్లు తొలగవని, అయితే క్రమంగా చేతిమీదవున్న నిల్వలను చూచుకొని రేషన్‌కోటా హెచ్చింపబడుతుందని ఆర్థిక ఉపమంత్రి త్యాగి స్పష్టం చేశారు. నేడు ఆయన ఇచ్చటి నుండి బెంగుళూరుకు పోయారు.

చందోలులో హైస్కూలు ప్రారంభం

నిడుబ్రోలు, జూలై 9: ఇక్కడకు 6 మైళ్ల దూరంలోవున్న చందోలు గ్రామంలో నీలి బంగారయ్య బోర్డు మాధ్యమిక పాఠశాలను హైస్కూలుగా మార్చిన సందర్భాన యీ రోజ ఆర్థికమంత్రి బెజవాడ గోపాలరెడ్డిగారు ఆ గ్రామానికి వచ్చారు. ఫలహారాల అనంతరం మంత్రిగారు వెంకటరాజు ఎం. ఎల్. ఎ. గారి అధ్యక్షతను జరిగిన బహిరంగ సభలో మంత్రిగారికి పంచాయతీ బోర్డువారు, నీలి బంగారయ్యగారు స్వాగత పత్రాలు సమర్పించారు. స్కూలు భవన నిర్మాణానికిగాను ప్రభుత్వం వారిచేరు 88 వేలు గ్రాంటు యిస్తుంచగలమని మంత్రిగారు వాగ్దాన మిచ్చారు. తాము చేయగలిగిన సహాయం చేస్తామని గుంటూరు జిల్లాబోర్డు వుపాధ్యక్షుడు మద్రెడ్డి గురువారెడ్డిగారు అన్నారు. పంచాయితీబోర్డు అధ్యక్షులవందనాలతో సభ ముగిసింది.

శ్రీకాకుళంజిల్లాఅభివృద్ధిసంఘం

శ్రీకాకుళం, జూలై 8: ఈజిల్లా అభివృద్ధి సంఘం జిల్లా కలెక్టరు షేక్ అహమ్మద్ గారి అధ్యక్షతను యిటీవల సమావేశమైంది. జిల్లాలో విద్యాభివృద్ధి, యిరిగేషన్ పనులు, రోడ్డు రవాణాసౌకర్యాలు మొదలైన అంశాలను గూర్చి యీసంఘంవారు కృషి చేయవలసివుందని కలెక్టరుగారు తెలిపారు. అభివృద్ధి సంఘ అధ్యక్షులుగా షేక్ అహమ్మద్ గారు, వుపాధ్యక్షులుగా రొక్కం లక్ష్మీనరసింహం, కార్యదర్శిగా ఎల్. ఎల్. దాసు, సంయుక్త కార్యదర్శిగా త్రిపురాన హరిహరరావుగార్లు ఎన్నికైనారు. (స్వ. వి)

సాలూరు మునిసిపాలిటీలో పన్నులు

శ్రీకాకుళం, జూలై 8: సాలూరు లోగడ యూనియన్‌గా వున్నప్పుడు పన్నులు 100% పెరిగి యుండేగా యిప్పుడు మునిసిపాలిటీ కొత్తగా ఏర్పడి ఆపన్నులనుయింకా హెచ్చించడం వల్ల ప్రజలకు బాధలు కలుగుతున్నాయని వారితరఫున ఎ. ఎగుడు నాయుడు, ఎం. [illegible] గారు యీ 4 నెలల [illegible] వంకర [illegible] చేరిగారికి విన్నవించారు. (స్వ. వి)

ప్లానింగ్ కమీషన్ నివేదిక

వివిధవర్గాల అభిప్రాయాలు

బొంబాయి, జూలై 10: ప్లానింగు కమిషన్ ప్రణాళికను బొంబాయిలో వివిధవర్గాలవారు సంక్షిప్తమై ఉత్సాహంతో వ్యాఖ్యానించినా, వారి నివేదిక పూర్తిగా చదవనిదే తమ అభిప్రాయాలను ఇదమిద్దం అని చెప్పలేమని ఆర్థిక వేత్తలు, పారిశ్రామికవేత్తలు అంటున్నారు.

రాజకీయపక్షాలలో సోషలిస్టుపార్టీవారు, ఈ పంచవర్ష ప్రణాళిక పురాతన పద్ధతులలో వున్నదని, సోషలిస్టు సిద్ధాంతాన్ని గుర్తిస్తేనేగాని ఏపథకం గూడా జయప్రదం కావేరదని ఒక ప్రకటన చేశారు. అయితే, ఈ ప్రణాళికను పూర్తిగా పరిశీలించిన అనంతరం పార్టీ తన భావాన్ని వెల్లడిస్తూ మరో ప్రకటన చేయగలదని ఆ పార్టీ వ్యాఖ్యాత అన్నారు.

కమ్యూనిస్టు పార్టీవారు ఈ పథకాన్ని తిరస్కరించి పారవేశారు. ఆంగ్లో-అమెరికా యుద్ధోన్మాదుల వలలో దేశాన్ని దింపడానికి వీలుగా ఈ పథకం రచించబడిందని, వలస రాజ్య ఆర్థిక విధానం వాసనలు ఈ ప్రణాళికలో ఎక్కడచూచినా కన్పిస్తూనే వున్నాయని, కమ్యూనిస్టు పార్టీ వ్యాఖ్యాత అన్నారు.

భారతజాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసువారు ఈ ప్రణాళిక చాలా వాస్తవికంగా వున్నదని, ఇది అమలు జరిగితే కార్మికులకు ఎంతో మేలు జరగగలదని, నిరుద్యోగం నిర్మూలనం కాగలదని భావిస్తున్నారు.

బొంబాయిప్రధాని శ్రీ బి. జి. ఖేర్ ఇది బాగా ఆలోచించి తయారు చేయబడిన పథకం అని వ్యాఖ్యానించారు. బొంబాయి ఆర్థికమంత్రి శ్రీ బి. ఎల్. మెహతా ఈ పథకాన్ని గూర్చి మాట్లాడుతూ, విదేశీ పెట్టుబడులను ఆహ్వానించడానికి ఈ ప్రణాళిక నిర్దేశింపబడిన విధానం చాలా బాగున్నదన్నారు. వ్యవసాయసమస్యల పరిష్కారానికి కమిషన్‌వారు సూచించిన సహకార సేద్యవిధానం ఒక్కటే సవ్యమైనమార్గం అని, అల్పపరిశ్రమల అభివృద్ధికి చేసిన సూచనలు అమలు జరిగితే నిరుద్యోగసమస్య చాలావరకు పరిష్కారం అయిపోతుందని ఆయన అన్నారు.

అయితే, బొంబాయి వాణిజ్య ఆర్థిక వర్గాలవారుమాత్రం ప్రణాళికను ఒకవిధంగా మెచ్చుకుంటూ, ఒకవిధంగా విమర్శించారు. ప్రభుత్వం పారిశ్రామిక వర్గాల సహకార భావంతో ఆర్థికాభివృద్ధికి పూనుకోవడాన్ని వారు హర్షించినా, పన్నులను పెంచడాన్నిమాత్రం హర్షించలేకపోతున్నారు. ప్రభుత్వం ద్రవ్యాన్ని దుబారా చేస్తున్న పద్ధతులనుగూర్చి కమిషన్‌వారు ప్రసంగించక పోవడం గూడా ఈ వర్గాలవారికి అంతగా నచ్చడంలేదు. శ్రీ భాభా మాట్లాడుతూ, ఈ ప్రణాళిక చాలా మధ్యరకంగా వుందన్నారు. దేశంయొక్క జీవనప్రమాణం త్వరగా పెంపొందేందుకు తగినపద్ధతులు ఇందులో అంతగా సూచింపబడలేదని గూడా ఆయన భావంగా కన్పిస్తున్నది. ఒకమూల అమ్మకపుపన్నులు పెరుగుతూ వున్నప్పుడు, ధరలు పెరగకుండా వుండటం ఎట్లా సాధ్యమో తనకు అర్థం కావడంలేదని ఆయన అన్నారు.

ఇండియా బ్యాపారస్థుల సంఘం అధ్యక్షులు శ్రీ శ్యావటి, మహారాష్ట్ర వాణిజ్యమండలి అధ్యక్షులు శ్రీ డబ్ల్యు. డబ్ల్యు. వాఘ్, భారతి వాణిజ్యమండలుల మాజీఅధ్యక్షుడు శ్రీ సురయా, ప్రభృతులు ఈ ప్రణాళికను బాగున్నదన్నారు. దేశం అభివృద్ధికి ఈ ప్రణాళిక మంచి సిఫారుసులను చేసినదన్న భావాన్ని వీరంతా వెలిబుచ్చారు.

దుగ్గిరాలలో బాలికల మాధ్యమిక పాఠశాల

దుగ్గిరాల, జూలై 8: ఇక్కడవున్న బాలికల హయ్యరు ఎలిమెంటరీ స్కూలును గుంటూరు జిల్లాబోర్డువారు మాధ్యమిక పాఠశాలగా చేయవుత్తరువు పంపారు. తాత్కాలిక ప్రధానోపాధ్యాయిని రోచిష్టు ప్రసూనాంబగారు యీరోజ ఆంధ్ర విశ్వవిద్యాలయ సెనేటు సభ్యురాలు పనిగిళ్ల సత్యనారాయణ చౌదరిగారి అధ్యక్షతను సభ ఏర్పాటు చేశారు. ఈ గ్రామాధికారి జంపాలరామస్వామి చౌదరిగారు స్కూలును ప్రారంభించారు.

విజయవాడలో 'నర్సింగ్ హోం' ప్రారంభోత్సవం

విజయవాడ, జూలై 8: నిన్న సాయంకాలం మాజీ జిల్లా వైద్యశాఖాధికారి డా॥ రావు వంకటరావుగారు డా॥ జానకీబాయిగారు సాపించిన నర్సింగ్ హోంను ప్రారంభించారు. గుంటూరు వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా॥ సుబ్బారెడ్డిగారి అధ్యక్షతను జరిగిన సభలో డా॥ రావుగారు ప్రసంగిస్తూ, 'నర్సింగ్ హోం'ల సంస్కరణ చట్టాన్ని ఏనాడో చేస్తామన్న ప్రభుత్వం యింతవరకూ అట్టి చట్టాన్ని చేయకపోవడం విచారకరమని అన్నారు. ఈ వుత్సవానికి డాక్టర్లు జంధ్యాల దక్షిణామూర్తి, టి. వి. ఎస్. చలపతిరావు, పిన్నమనేని వంకటేశ్వరరావు, ఎన్. లక్ష్మీకాంతిశాస్త్రి, కోనేరు నాగయ్య, ఇ. జి. శాస్త్రి ప్రభృతులు హాజరైనారు. (స్వ. వి.)

గోపాలస్వామి అయ్యంగారి హెచ్చరిక

(1 వ పేజీ తరువాయి)

నర్సిస్తారు. ధరల పెరుగుదల మూలం [illegible] రైల్వే పనివాండ్లన్నూ ఉద్యోగులన్నూ పొందుచున్న కష్టములను మాత్రమేగాక, ప్రజా బాహుళ్యముపొందుచున్న కష్టములనుకూడా ప్రభుత్వము పూర్తిగా గమనించియున్నది. ప్రభుత్వానికి అర్థికంగా అనేక చిక్కులు ఏర్పడి యుండినప్పటికీ, కరువు బత్తెము సందర్భమున 1949 సం॥లో తాత్కాలికముగా రూ 10 లు హెచ్చించియుండిరి. అదిగాక ఇంకా మరొక రూపులు హెచ్చింపు యీ సంవత్సరం చేయడమైనది. ధరల పెరుగుదలవల్ల ప్రజల జీవనవ్యయం హెచ్చింది. ఈ హెచ్చుపు పరిహారమే యింతగా రూ 15 లు కరువుబత్తెము హెచ్చింపు లేకపోవచ్చును. ఆ సంగతిని గవర్నమెంటు గ్రహించియే యున్నది. ఈ కరువు బత్తెపు హెచ్చింపు చేయడానికి ప్రభుత్వము అనేక చిక్కులకు లోనుకావలసి వచ్చినది. ఇండియా ప్రభుత్వము యీ హెచ్చింపు చేయడం వల్ల రాష్ట్రీయ ప్రభుత్వాలు తమ సిబ్బందీలకు యీ మాత్రం హెచ్చింపు కూడా చేయజాలక చిక్కుపడుచున్నవి.

దేశంలోని రవాణాలకు రహదారులకు భంగం కలుగకుండా కట్టుదిట్టం చేయడానికి గవర్నమెంటు జరిపే టటువంటి చర్యలయందు ప్రజలు తోడ్పడగలరని ఆశిస్తున్నాము. ఇటువంటి సమ్మెచేయడంవల్ల దేశము ఎటువంటి దురవస్థల పాలవుతుందో గ్రహించి, రైల్వే కార్మిక సమితి నాయకులును, దానిలోని సభ్యులును యీ సమ్మెలో చేరవద్దని విజ్ఞప్తిస్తున్నాను.

ఇంతవరకు కొందరు కార్మిక నాయకులతో నేను వ్యవహారవిషయములను చర్చించాను. వారియందు కొంత ప్రత్యక్ష అనుభవజ్ఞానము సద్భావము వుంటాయని నేను అనుకున్నాను. కాని, ఆ విషయములో వారు ఆశాభంగమైనది. వారు నాకే కాదు. దేశానికి కూడా ఆశాభంగం కలుగచేశారు. నా విన్నపమును వారు అలించలేదు. అంతేగాక, స్నేహభావంతో ప్రధాన మంత్రి చేసిన విజ్ఞాపన కూడా వారు మన్నించలేదు. రైల్వేలన్నియు ప్రజా ప్రభుత్వమునకు చెందినవైయున్నవి. ఈ రైల్వేలను సక్రమంగా సమర్థంగా నిర్వహించడం ప్రభుత్వముయొక్క బాధ్యతయైయున్నది. ఇందుకుగాను పార్లమెంటుకు ప్రభుత్వము జవాబుదారీ వహించియున్నది. కాబట్టి రైల్వే పనివాండ్లున్నూ ఉద్యోగులున్నూ ప్రజలకు బాధ్యులైయున్నారు. రైల్వేసమ్మె చేయడానికి పూనుకొనడం చాలా జవాబుదారీతో కూడినపని. ప్రజాసేవ ధర్మమును గ్రహించినవారెవరున్నూ యిటువంటిసమ్మె వ్యవహారంలోకి కుదుటగా దిగరు. ఈ రైల్వేసమ్మె యూనియన్ దేశంలోని అనేక ప్రాంతాల ప్రజలకు ఆహార ధాన్యాలు రవాణాకాక అచటిప్రజలు తిండిలేక మాడగలరు. ప్రజాశాంతి భద్రతలకు అపాయం కలుగుతుంది. దేశం ఆర్థికంగా సంక్షోభిస్తుంది. ఇటువంటి ఉపద్రవములను తెచ్చిపెట్టెడి సమ్మెను సాగించడంవల్ల కార్మికులు సమ్మెచేసే హక్కును దుర్వినియోగపరచినట్లవుతుంది.

రైల్వే కార్మికుల కోరికలను చెల్లించుటకు గవర్నమెంటు సుముఖత్వం చూపించుట లేదనే అభిప్రాయం వల్లడిస్తూ రైల్వే కార్మిక సమితి నాయకులు ఉపన్యాసాలు చేశారు. అనేక అభిప్రాయ ప్రకటనలు చేశారు. రైల్వే కార్మికులతో గవర్నమెంటు సంప్రదించడంలేదనే అభిప్రాయం కూడా వెల్లడించారు. కాని, యీ రెండు అభిప్రాయాలున్నూ శుద్ధ అబద్ధములు.

రైల్వేకార్మికులు ముఖ్యంగా కరువుబత్తెమును హెచ్చించ వలెనని కోరినారు. సైనికశాఖకు కనివిని యెరుగని ప్రమాణంలో హెచ్చుగా ద్రవ్యం ఖర్చు చేయవలసి వచ్చింది. కొందరికి కులపునరావాసహకార్యములకై ఖర్చు చేయవలసి వస్తోంది. విదేశాలనుండి అపారంగా ఆహార ధాన్యాలను కొని తెప్పించవలసి వస్తోంది. ఇంకా అనేకములైన కొత్తి వ్యయభారములు. గవర్నమెంటుకు తగిలినప్పటికీ రూ. 15 లు వరకు కరువుబత్తెములను గవర్నమెంటు హెచ్చించింది. ముఖ్యమైన యితర ప్రభుత్వ వ్యయ బాధ్యతలను విడనాడుకొని, కరువుబత్తెమును ఇంకా హెచ్చించవలసినంటే, అట్టి పనికి గవర్నమెంటు సిద్ధపడజాలదు. అందుకొరకై యిక్కట్టుల పాలు కాజాలదు.

సమ్మెచేయ నిశ్చయించుటకు గాను కార్మిక సమితి వల్లడించిన మరొక కష్టనిష్ఠురము ఏదనగా, వివాదాంశములు ఒక సమ్యగ్వర్తిత్వాధికార మండలికి నివేదించవలెనన్నారు. ఇటీవలనే సమితియొక్క సమ్మతితో సుమారు 1,000 వివాదాంశములను ఒక జాయింటు సలహా సంఘమునకు నివేదించడమైంది. 591 సిఫార్సులు చేయబడెను. అందులో 20 అంశములు తప్ప మిగిలినవన్నీ ఆమోదింపబడినవి. ఆమోదింపబడిన అంశములను అమలుజరుపుతున్నాము. ఈ సలహాసంఘముద్వారా జరిగిన వ్యవహార పరిష్కారము చాలా అద్భుతమనీ, అపూర్వమని ఇటీవల కార్మిక సమితి ప్రధాన కార్యదర్శి అన్నాడు. యీ కమిటీద్వారా పరిష్కారమైన విషయములను ఇంతటిలో తిరిగి పునఃపరిశీలన చేయవలెనంటే అందుకు గవర్నమెంటు సమ్మతింపజాలదు. గత మార్చినెలలో కార్మిక సమితి 47 వివాదాంశములను పరిష్కారార్థం నివేదించినది. కాని వీనిలో 33 అంశములు ఇరువరలో జాయింటు సలహాసంఘముచేతి పరిష్కరింపబడినవే. ఈ అంశముల విషయములో చేయబడిన నిర్ణయములు పరిస్థితుల మార్పువల్ల అమలుజరుపబడుటకు సాధ్యం కాకపోతే, అట్టి సందర్భంలో వాటిని గూర్చి ఆలోచించవచ్చునని జవాబు చెప్పాను. ఇదిగాక, మిగిలిన 14 అంశములున్ను యింకా ఏవైనా యితర ముఖ్య వివాదాంశములున్ను చర్చించడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పాను. ప్రధాని నెహ్రూగారు కూడా అదేమాట చెప్పారు. కాని రైల్వే బోర్డులో యీ విషయములను చర్చించుటకు కార్మికసమితి తన కుతూహలమును ఏమున్నీ యింతవరకు సూచించియుండలేదు. రైల్వే కార్మికసమితి దేశంలోని కార్మిక సంఘములలో పెద్దది. చాలా కట్టుదిట్టమైనది: తన ప్రచార ప్రభావంవల్ల సమ్మెకు ప్రతికూలురైనవారిని కూడా సమ్మెకు సమ్మతించేటట్లు చేయగలదు. కనుక, యీ సమ్మె బెదరింపును నేను చుల్కనగా చూడడంలేదు. ఈ సమ్మెవల్ల కలిగే నష్టం ప్రజల ప్రాణాలకి భద్రతకు సంబంధించినది కనుక, ఇటువంటి విషయములో ఉపద్రవముల కొడిగట్టజాలము. అందువల్ల యీ సమ్మెలో చేరవద్దని రైల్వేకార్మిక నాయకులకు కార్మిక సమితి సభ్యులకు విన్నవిస్తున్నాను.

సమ్మె జరిగినట్లయితే దానిని సమర్థంగా ఎదుర్కొనుటకై గవర్నమెంటు తమకుగల సర్వశక్తి సామర్థ్యములను సాధనోపాయమును వినియోగించుటకు సిద్ధముగా నున్నది. అట్టి పరిస్థితిలో ఏర్పడే వ్యవహార సందర్భముల కన్నింటికి అవసరమైన న్యాయశాసనాధికారములను కూడా గవర్నమెంటు సమకూర్చుకుంటున్నారు. అయినప్పటికి రవాణాదారులను నిర్విఘ్నంగా సాగించుటకు ప్రజలతోడ్పాటు కూడా లభించగలదని ఆశిస్తున్నాము. సమ్మెచేయడం అనేది మహాపరాధకం. దానిని లోకం మాపిస్తాంది. ఈవిషయమును సమ్మెసాగించే తేదికిలోపుగానైనా కార్మిక సమితి గ్రహింపవలసి యున్నది.

రైల్వేకార్మికుల మొత్తము సంఖ్యలో కొద్దిమంది మాత్రమే సమ్మెకు సుముఖత్వం వెల్లడించినారు. అ. భా. రైల్వే కార్మిక సమితికి అనుబంధింపబడిన శాఖాసంఘముల సమేకము సమ్మెకు సమ్మతింపలేదని నాకు తెలుసు కాని, సమ్మతింపని వారిని కూడా సమ్మెలో చేరేటట్లు ప్రోత్సహించే ప్రభావం యీరైల్వేకార్మిక సమితి చేయగలదు. అట్టిసమ్మెతో సంబంధం కల్పించుకోవద్దని కార్మిక నాయకులకు కార్మికసమితి సభ్యులకు మనవి చేయుచున్నాను.

'న్యాయసమ్మతము'

జయప్రకాశ్ నారాయణగారి

పాట్నా, జూలై 11: అఖిలభారత రైల్వే కార్మికసమితికి అధ్యక్షులైన జయప్రకాశ్ నారాయణగారు నేటి సాయంకాలము దినపూరులో రైల్వే కార్మికుల సమావేశంలో వుపన్యసిస్తూ యిలా అన్నారు:-

కరువుబత్తెమును పెంచవలసిన దని రైల్వేకార్మికులు కోరియున్నారు. పాతివివాదాంశముల నన్నింటిని పరిష్కరించడానికొక మధ్యవర్తిత్వ మండలిని ఏర్పాటుచేయాలి. ఈ రెండు విషయములలోను ప్రభుత్వంతో సంప్రదింపులను సాగించుటకు యింకా అవకాశంవుంది. గాని, ఈ రెండు అంశములను వదలుకొని రాజీపడడం మాత్రము అసంభవం. సమ్మెకు యీ రెండున్నూ ముఖ్యకారణాలు. ఈరెంటివిషయంలోనూ పట్టుదలవిడిచి సమాధాన పడుటమాత్రం వీలుకాదు. ప్రపంచంలోని అన్నిరాజ్యాలలోను గల రైల్వేకార్మిక సంస్థలకును, అంతర్జాతీయ రవాణాదారి కార్మికసమితికిని విజ్ఞాపన చేయదలచియున్నాను. ఆగస్టు 27 తేదిఉదయం ప్రారంభం కాగల యీ సమ్మెను అభినందించవలెనని విజ్ఞాపన చేస్తాను. అఖిల భారత రైల్వే కార్మికుల సంఘములలో కొన్ని అఖిల భారత ట్రేడు యూనియన్ కాంగ్రెసు పలుకుబడిలో ఉన్నాయని గవర్నమెంటు వాదిస్తున్నారు. రైల్వే కార్మికులలోనే 2 భిన్న వర్గములను ఈవిధంగాకల్పించి తిరిగి తంగం చేస్తున్నది. గవర్నమెంటువారే నోట్లుతీసి కొన్నట్లయితే నూటికి 90 మంది కార్మికులు అఖిల భారత రైల్వే కార్మికసమితి నిర్ణయమునే శిరసావహిస్తామని నోట్లు యిస్తారు. ఈసమ్మె జయప్రదంగా సాగితే. అ. భా. ట్రేడు యూనియన్ కాంగ్రెసు సంస్థ అస్తమించినట్లే అవుతుంది.

కరువుబత్తెం ఇక్కడికే చాలా వరకు హెచ్చించామని గవర్నమెంటు అంటున్నారు. అహమ్మదాబాదులో ప్రయివేటు ఫ్యాక్టరీల ఆసాములు మానానికి రు 72 లు కరువు బత్తెం కింద యిస్తున్నారు. కాని గవర్నమెంటు యీ 40-/లు మాత్రమే యిస్తున్నారు. హెచ్చుగా కరువుబత్తెం యివ్వడానికి గవర్నమెంటు సిద్ధంలేదని అంటున్నారు. ప్రభుత్వముయొక్క ఆర్థిక వ్యవహారములు బాగా తెలిసినటువంటి ఆర్థిక వేత్తలు చెప్పిన దానిని బట్టి ఇంకంటాక్సు (ఆదాయపు పన్ను) చెల్లించకుండా తప్పించుకుంటున్నవారిని పరిపన్నుంచి సరిగ్గా వసూలుచేస్తే ఇంకా రు 200 కోట్లు అధికంగా ఇంకంటాక్సు రెవన్యూ గవర్నమెంటుకు రాగలదు.

సమ్మె నిషేధానికి ఆర్డినెన్సు

ఢిల్లీ, జూలై 11: భారతప్రభుత్వ న్యాయశాఖ స్వతంత్రాధికారముతో జారీ చేయబడిన అజ్ఞాపత్రముగా నేడొక ఆర్డినెన్సు ప్రచురింపబడింది. ప్రజావసరములకొరకైన కొన్ని ముఖ్యోపయోగశాఖలందు ఆయా నిర్దిష్ట ప్రాంతములందు ఆయా నిర్దిష్ట కాలపరిమితులందు సమ్మెలు జరుగకూడదని నిషేధిస్తూ అవసరమైన ప్రకటనలను ప్రభుత్వము చేయవచ్చునని యీ ఆర్డినెన్సు అధికారమిస్తోంది. అరీతిగా ప్రభుత్వముచేసే ప్రకటనలు ప్రారంభంలో ఆరుమాసాలవరకు అమలులో ఉంటాయి. కాని తిరిగి ఆదేనిస్థమైన గడువువరకు ఆ ప్రభుత్వ ప్రకటనలను మరల మరల అమలులో ఉండేటట్లు జారీచేయవచ్చును. ఆయా ప్రకటనలలో చెప్పబడిన ప్రాంతములందు సమ్మె సాగించినవారికి, సమ్మె సాగిస్తూఉన్నవారికి, సమ్మెలను ప్రేరేపించేవారికి, ఇటువంటి అక్రమ సమ్మెలకు ద్రవ్య సహాయం చేసేవారికి యీ ఆర్డినెన్సు ప్రకారంగా శిక్షలు విధింపబడును. వీనిలో ఖైదుశిక్షలు కూడా చెప్పడియున్నవి.

ఈ ఆర్డినెన్సును జారీచేస్తూ యిండియా గవర్నమెంటు వారు యీ క్రింది ప్రకటన చేశారు.

1951 సం॥ ఆగస్టు 27 తేదీని అఖిల భారత రైల్వే కార్మికసమితి సమ్మె చేయవలెనని నిశ్చయించింది. రైల్వే కార్మిక సమితివారి కోరికలను నెరవేర్చుటకై ఇండియా గవర్నమెంటు శక్తిలోపలేకుండా కృషి చేసింది. ఇంతకృషి చేసినప్పటికీ, కార్మిక సమితి యీ విధంగా నిర్ణయించింది. రైల్వే సమ్మెవల్ల రవాణాలు తాకవోకలు ఆగిపోయి రేవు పట్టణాలనుండి ఆహార ధాన్యాలు దేశ మధ్యంలోనికి రవాణాకావు. తొమంప్రబలమౌతుంది. ఇతర ప్రజావసర వస్తువులుగాని, యంత్రసామగ్రులుగాని రవాణాకావు. ప్రజల జీవితమే అనేకవిధాల తారుమారు అవుతుంది. ఆహార రవాణాలకు సంబంధించి నటువంటివన్నీ, ప్రజలకు ప్రాణాధారమైన యితర వ్యవహార ప్రయోజనములకు సంబంధించినటువంటివన్నీ, రైల్వేరు యితర శాఖలవారు కూడా మరికొందరు, రైల్వే కార్మికులయెడ అభిమానం ప్రకటించుట కొరకుగాని తితర కారణాలవల్లగాని సమ్మె చేస్తే చెయవచ్చు. కాబట్టి ప్రజావసరములకు ముఖ్యోపయోగమైన వ్యవహార శాఖలన్నింటికి యీ సమ్మెమూలంగా కలిగేటటువంటి దుష్ఫలిత పర్యవసానములవల్ల ప్రజలు నష్టపడకుండా కాపాడవలసిన బాధ్యతకూడా ప్రభుత్వమువారిదైయున్నది. అందుకై చేయవలసిన కట్టుదిట్టములను ప్రభుత్వము చేయదలచియున్నది. అందువల్ల ప్రజావసర ముఖ్యోపయోగశాఖలందు సమ్మెలు జరుగకుండా నిషేధించుటకై ప్రభుత్వము నిశ్చయించింది. ఇందుకొరకై భారత ప్రభుత్వాజ్ఞప్తినిచే 1951 సం॥ పు 1 నెం. ఆర్డినెన్సు (స్వతంత్ర అజ్ఞాపత్రము) నేడు జార

టెండరు నోటీసు

పంచాయితీ బోర్డు ఆఫీసు,
మార్కాపురం.

మార్కాపురం పంచాయతీ బోర్డుకు సంబంధించిన రోడ్లు రిపేరి పనులకు తయారు చేయబడిన ఎస్టిమేట్ల మొత్తము విలువ రు 5,046/- గల పనులకు 20-7-51 వ తేది సాయంత్రము 5 గంటలవరకు సీలు చేయబడిన టెండరు అర్జీలు ఎస్టిమేటు మొత్తములో నూటికి రు 5/-లు ప్రకారము ధరావతుతో క్రియాస్థిత్యుటివ్ ఆఫీసరు గారిచే అంగీకరించబడును. అదే దినము సాయంత్రము 5-30 గంటలకు టెండరు అర్జీలు పరిశీలింపబడును. ఇతర వివరములు కావలసినవారు యీ క్రింద సంతకముచేసిన వారిచే పొందవచ్చును.

వి. నరసింహయ్య.
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,
6-7-51. మార్కాపురం.

సదరన్ రైల్వే

వ్రాయని కాళీ పార్శెల్సు రశీదు పుస్తకము పోయినది

లోకల్ గాను, ఇతర ఇండియన్ రైల్వేలకు త్రోగాను బుక్కింగుకు చేయుటకు వీలైన వ్రాయని కాళీ పార్శెల్సు టు-పే రశీదు బుక్కు నం. సి. 086500, ట్రిప్లి కేటు లో అన్ని వాడని 100 ఫోలియోలు కలది పెరంబూరు, ఫారమ్సు డిపోలో కనుపడుట లేదని తెలియపరచబడినది. సి. 086500 నుండి సి. 086599 వరకు నంబర్లు గల పార్శెల్సు రశీదు ఫారం యేదీగూడ అంగీకరింప గూడదని ప్రజలకు హెచ్చరిక చేయడమయినది.

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు.

టెండరు నోటీసు

మద్రాసు గవర్నమెంటు ఎలెక్ట్రిసిటీ డిపార్టుమెంటు

సింహాచలంవద్ద శిబ్బంది నివాసములు నిర్మించుటకు సీలు చేసిన టెండర్లు వాల్తేరు ఆర్. ఎస్., డాబాగార్డెన్సులోని ట్రాన్సుమిషన్ లైన్ కన్‌స్ట్రక్షన్ (నార్తు) సూపరింటెండింగ్ యింజనీరుగారిచే వారి ఆఫీసు నందు 1951-వ సం॥ ఆగస్టు 16-వ తేది సాయంత్రము 3 గంటలవరకు టెండరు పాటల పేర్లతో తీసుకొనబడును. టెండరు కవరుమీద దిగువ విధముగా సూపర్‌స్క్రయిబ్ చేయవలెను.

"సింహాచలం సబ్ స్టేషన్ వద్ద నివాసముల నిర్మాణము- స్పెసిఫికేషన్ నం. సి. 475"

2. ఏ గవర్నమెంటు ట్రెజరీలో గాని రిజర్వు బ్యాంక్ ఆఫ్ యిండియా కలకత్తా యే బ్రాంచీలో గాని ఆర్డర్ పాడ "P.W, III other Remittances - Receipts on account of S. E./T. L. C.(N) Visakhapatnam-Miscellaneous. State Madras - Sale of specification" క్రింద అమ్మకము పన్నుతో రు 10—2—6 లు చెల్లించి (ఈ సొమ్ము వాపసు చేయబడదు) పదవ చలాను జతపరిచి దరఖాస్తుమీద వాల్తేరు ఆర్. ఎస్. ట్రాన్సు మిషన్ లైన్ కన్‌స్ట్రక్షన్ (నార్తు) సూపరింటెండింగ్ యింజనీరునుండి ప్లానులు, షెడ్యూలు వగైరాలో సహా నం. సి. 475 స్పెసిఫికేషన్ కాపీలు పొందవచ్చును.

3. డిపార్టుమెంటల్ ఫారములో గడువు తేదీలోపల పంపని టెండర్లు నిరాకరింపబడును.

ఎల్. వీకాంబరం,
సూపరింటెండింగ్ యింజనీరు,
టి. ఎల్. సి. (నార్తు)
4-7-51. వాల్తేరు ఆర్. ఎస్.

వేలం నోటీసు

మద్రాసు మత్స్యశాఖవారి మోటారు పడవ ధ్వజశ్వేతము పబ్లిక్ తక్కువ్వారి తక్కు పాటవద్ద 20—7—1951 తేదిన వేలం వేయబడును. కావున కావలసినవారు వేలం పాట పాడవచ్చును.

మత్స్యశాఖ డైరెక్టరు.

స్టాకిస్టులు కావలెను

దేశంలో శాంతిని కాపాడవలసిన బాధ్యత ప్రజలందరిపై ఉన్నది

ఐదేండ్లవరకైనా కష్టించిపని చేయాలని కె. యం. మున్షీ హితవు

హైదరాబాదు, జూలై 11: "ప్రపంచమంతా విషమస్థితిలోనికి, యుద్ధ మేఘాలు శాంతిని పెదరగొడుతున్న యీ సమయంలో తమలో తాము అందరూ సంపూర్ణమైన ఐకమత్యంతో మెలగుతూ, అరు నూరైనా, నూరు ఆరైనా పరదేశంలో శాంతిని కుస్థాపితం చేయాలసిన బాధ్యత భారతప్రజలందరిమీదా ఉన్నది." అని హైదరాబాదు జిల్లా కాంగ్రెసు అధ్యక్షుతనిన జరిగిన సభలో మాట్లాడుతూ మున్షీ గారన్నారు. ఈ సభకు హైదరాబాదు రెవిన్యూ,విద్యామంత్రి బూర్గుల రామకృష్ణ రావుగారు అధ్యక్షత వహించారు.

"ఎన్నాళ్లనుంచో పోరాడి పోరాడి భారతదేశం స్వాతంత్ర్యం సంపాదించింది. ప్రజాస్వామికం ఒక్కనాటిలో నిర్మాణమయ్యేది కాదు. ఏదో దైవికమైన నద్భుతంజరిగి, ఉన్నదున్నట్లుగా, కొద్దిపాటి వ్యవధిలో నే దేశమంతా తిండి బట్టలతో మునిగి తేలాలని ఆశించడం పనికి మాలినపని. దేశంలో పరిస్థితులు ఒక స్థిరత్వానికివచ్చి చక్కబడటానికి ప్రజల్లో కనీసం అయిదు సంవత్సరాలైనా కష్టబడి పని చేయడమూ, ఆత్మవిశ్వాసమూ, దృఢ నిశ్చయమూ ఉండితీరాలి. అంతా ప్రభుత్వమే సాధించవలెనని కోరడం తప్పు. ఎలా జరగవలసి వుంటే అలా జరుగుతుందిలెమ్మని ప్రజలు సోమరితనంగా కూర్చోగూడదు. దేశంలో ఎక్కడ ఏమూల ఏకాస్త పొరపాటు జరిగినా వెంటనే నాయకులను తిట్టిపొయ్యడం ఇప్పుడు పరిపాటి అయిపోయింది.

కమ్యూనిస్టు చర్యల మూలంగా సంస్థానంలో అక్కడక్కడా ఇంకా ఏవైనా సంఘటనలు జరిగియింట్ అది ప్రజలయొక్క దుర్బలత్వానికే ఒక నిదర్శనమవుతుంది. ఇలాగే అవినీతి అనేదికూడా మానవశీలంలోని ఒకానొక దౌర్బల్యానికి ఫలితమే. ఇప్పుడు ప్రజల్లో ముఖ్యంగా కావలసిందల్లా మంచి జాతీయ శీలం అలవరచుకోవడమే. అంతేకాని, వట్టికే ప్రభుత్వాన్ని దూరుతూ కూర్చోవడంవల్ల సాధించగలిగేదేమీలేదు," అనిమున్షీ గారన్నారు.

సికిందరాబాదు, జూలై 11: ఇండియా ఆహార-వ్యవసాయ మంత్రి కె. యం. మున్షీగారు యివాళ మధ్యాహ్నం బొంబాయి నుంచి యిక్కడికి వచ్చారు. బీగంపేట విమానాశ్రయం వద్ద హైదరాబాదు ముఖ్య మంత్రి వెల్లోడీగారు, తక్కిన మంత్రివర్గ సభ్యులూ మున్షీ గారికి స్వాగతమిచ్చారు.

పోలీసు చర్యకు పూర్వం హైదరాబాదులో ఇండియా ఏజెంటు జనరలుగా ఉండి మున్షీగారు హైదరాబాదుకు చేసిన సేవలకు గాను హైదరాబాదు, సికిందరాబాదు మునిసిపాలిటీల వారు ఆయనకు సన్మాన పత్రాలు సమర్పించడానికి నిశ్చయించారు.

మున్షీగారు రేపు వరంగల్లుకు వెళ్ళదలంచుకున్నారు.

లాయకాలీ లండను వెళ్ళిన కారణం

కరాచీ, జూలై 11: హైదరాబాదు మాజీ ముఖ్యమంత్రి మీర్ లాయకాలీ ఇవాళ సాయంత్రం విమానంలో కైరోకు వెళ్ళారు. పత్రికా ప్రతినిధులను చూడడానికి యివాళ ఆయన నిరాకరించారు. కాని, తన సొంత వ్యవహారం మీదనూ, పాకిస్థాన్ ప్రభుత్వం తరఫునా కూడా లాయికాలీ యీ ప్రయాణం తల పెట్టినట్లు ఆయన కార్యదర్శి చెప్పాడు. కాని, యిదమిత్థంగా ఇదీపని అంటూ చెప్పలేదు. తిరిగి రావడానికి నెలరోజులు పట్టుతుందన్నారు.

లాయకాలీ వెంట ముగ్గురు ఇంజనీయర్లు వెళ్ళుతారని కూడా చెప్పాడు. కాని వారి పేర్లుమాత్రం చెప్పలేదు.

ఎన్నికల్లో ఫార్వర్డ్ బ్లాక్ పోటీ

హైదరాబాదు, జూలై 11: రానున్న జనరలు ఎన్నికల్లో ఫార్వర్డుబ్లాక్ కూడా పోటీ చేస్తుందనీ, వారినినాదం "ప్రభుత్వం కార్మికులదీ కర్షకులదీ కావా" లనే దయి యుంటుందని అ. భా. ఫార్వర్డు బ్లాకు ప్రధాన కార్యదర్శి కల్నల్. జి. యస్. దిలాన్ గారు నేడు జరిగిన పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో వెల్లడించారు.

దేశంలో చాలా ప్రాంతాల్లో మాకు బోలెడంత మంది అనుయాయులున్నారనీ, కమ్యూనిస్టు పార్టీ పోషిస్తు పార్టీలు కాక ఇప్పటికి 17 వామపక్షాలున్నాయనీ, వారందరూ ఫార్వర్డు బ్లాకుతో సహకారంగా వ్యవహరించే వారేననీ, దిలాన్ గారు చెప్పారు.

దిలాన్ గారు ప్రస్తుతం ఆంధ్ర దేశ పర్యటన చేస్తున్నారు.

'నేతాజీ బతికే ఉన్నాడు'

నేతాజీ సుభాస్ చంద్రబోసుగారు ఇంకా బ్రతికే ఉన్నారనీ, తగిన సమయం వచ్చినప్పుడు బయటికి రాగలరనీ దిలాన్ గారు చెప్పారు. నేతాజీ విమాన ప్రమాదంలో చనిపోయినట్లు కల్నల్ హబీబుల్ రహమాన్ ఎన్నడూ చెప్పనే లేదని అలా జరిగిందనడానికి తమకేమీ ఆధారం లభించ లేదని ఆయన అన్నారు.

ప్రకాశం, రంగాగార్ల అభిప్రాయ భేదాలు

నడింపల్లి నరసింహారావుగారి ప్రకటన

గుంటూరు, జూలై 9: ఎన్. జి. రంగా, ప్రకాశం పంతులుగార్ల మధ్య అభిప్రాయభేదాలు ఏర్పడినవని యీ మధ్య వినవస్తున్న వార్తలపై నడింపల్లి నరసింహారావుగారు దిగువ ప్రకటన చేశారు:

"వ్యక్తిగతంగా రంగా, ప్రకాశంగార్ల మధ్య చాలా సాన్నిహిత్యం ఉన్నది. పాట్నా కన్వెన్షన్‌వల్ల వారిద్దరికీ ఒకరిని గూర్చి మరొకరికి వున్న భావాలలో లోపమేమీ రాలేదు. రంగాగారు కిసాన్ల అభివృద్ధిని ఆకాంక్షించి భారత కిసాన్ సంఘాన్ని స్థాపించారు. కృపాలానీ స్థాపించిన కిసాన్‌మజ్దూరుపార్టీకీ, రంగాగారి భారత కిసాన్‌పార్టీకి చాలా తేడా వుంది. రంగాగారిపార్టీ కేవలం కిసాన్ల అభివృద్ధికి మాత్రమే కృషిచేస్తుంది. కృపాలనీగారిపార్టీ గాంధీజీ సిద్ధాంతాలకు రూపాన్ని కల్పింప కృషి చేస్తుంది. ఆంధ్ర ప్రజాపార్టీ అంటే ఆంధ్ర డెమోక్రాటిక్ ఫ్రంటు, ఆంధ్ర కిసాన్‌పార్టీల సమ్మేళనమే. కిసాన్ మజ్దూర్ పార్టీ ఆశయ దృక్పథాలకూ, కిసాన్ల నాయకుడుగా ప్రకటించబడిన రంగాగారి ఆశయాలకు తేడా వున్నకారణంగా, కృపాలనీగారిచేత వారి కార్యవర్గంలో రంగాగారికి స్థానమిచ్చేట్లు చేయలేకపోయాం. రంగాగారైనా, తమ భారత కిసాన్‌పార్టీని రద్దుచేసి, ఆ పార్టీ నాయకత్వాన్ని వదులుకొని, కిసాన్ మజ్దూర్ పార్టీ కార్యవర్గస్థానాన్ని స్వీకరించేందుకు ఒప్పుకోలేదు. ప్రకాశంపంతులుగారు ఆంధ్రలో డెమోక్రాటిక్ ఫ్రంటును స్థాపించినప్పుడే, యీసంస్థను కృపాలనీ పెట్టబోయే సంస్థతో విలీనం చేయగలమని చెప్పి, కృపాలనీగారి నాయకత్వాన వ్యవహరింపయిష్టపడ్డారు. అందుచేత ప్రకాశంగారికి కిసాన్‌మజ్దూరు పార్టీ కార్యవర్గంలో స్థానం యిచ్చే విషయంలో అనుమానాలకు తావులేకపోయింది. ఈ నూతన్మాంశాలు తెలియని రంగా వర్గంవారు, ప్రకాశవర్గంవారు అనాయకులను తమతమ ఆశయాలు సెరవేర్చుకోనీయటంలేదు. విజయవాడలో మొన్న కార్యవర్గి ఏర్పాటుచేసిన సభలో రంగాగారు తమకిసాన్‌పార్టీని కానీ, ప్రకాశంగారు తమ డెమోక్రాటిక్ ఫ్రంటును కానీ, మరువ లేదు. వీరి అనుచరులు మాత్రం, సమన్వయం కుదరని వీరిరువురి ఆశయాలను అన్వయింప ప్రయత్నించారు. అందువల్ల నే ఆంధ్ర ప్రజాపార్టీ కొన్ని మరతులకు లోబడి అఖిల భారతి పార్టీతో విలీనం కావాలనే తీర్మానం ఏర్పడింది. ఈవిధంగా మరతులు కోరిన పార్టీకి ప్రకాశంగారు నాయకత్వం వహించరనీ, కృపాలనీ నాయకత్వం అంగీకరించినంతకాలం రంగాగారు ప్రకాశంగారి క్రింద వుప నాయకుడుగావుండరనీ తేలిపోయింది. ఇద్దరునాయకులగమ్యస్థానంఒక్కటే. ప్రకాశం, రంగాగార్లు యికముందు కలిసి పనిచేయకపోయినా, ఒకరితో నొకరు సహకరించే అవకాశం వున్నదనే విషయాన్ని మిగిలినవారు గుర్తించాలి. ఢిల్లీలో సమావేశం కానున్న అఖిలభారతకిసాన్‌పార్టీరద్దుచేయరంగాగారు అనుమతించకపోతే, ప్రకాశం, రంగాగార్ల మధ్య సైమర్యాలు పెరిగిపోయినట్లు భావించరాదు." (స్వ.వి.)

ప్రయివేటు కాలేజీలకు ప్రభుత్వ సూచన

మదరాసు, జూలై 12: ప్రస్తుతానికి నూటికి ఇన్ని అని ప్రత్యేకించ దలచకపోయిననూ ప్రయివేటు కాలేజీల యాజమాన్యమున షెడ్యూలు జాతులు, షెడ్యూలు తరగతులు, వెనుకబడిన వారిలో ఉన్నత విద్యకు ప్రోత్సాహమిచ్చుటలో ప్రభుత్వానికి తోడ్పడాలని కోరుతూ ప్రభుత్వము వారు నేడొక ప్రకటన చేశారు.

ప్రభుత్వ కళాశాలలో ప్రభుత్వము వారు అనుసరించే విధానములకు అనుగుణముగా ప్రభుత్వ సహాయముపొందే ప్రయివేటు కాలేజీలు కూడా విద్యార్థులను చేర్చుకొనుటలోనూ, షెడ్యూలు జాతులు, షెడ్యూలు తరగతులు, సంఘంలోనూ, విద్యలోనూ వెనుకబడిన వారికి ప్రోత్సాహమిస్తూ వుండాలని కూడా ప్రభుత్వమువారు నిశ్చయించారు.

క్వీన్ మేరీ కళాశాలలో

మదరాసు, జూలై 12: క్వీన్ మేరీస్ కళాశాలలో పైన్సు గ్రూపులో ఎక్కువమంది విద్యార్థినులను చేర్చుకొనుటకు ప్రభుత్వమువారు మంజూరు చేశారు. ఫిజిక్సు, కెమిస్ట్రీ నేచురల్ పైన్సు గ్రూపులలో విద్యార్థినుల సంఖ్యను 132,132,78 నుండి 160, 160,96 కు పెంచారు. ఇందుకు అవసరమగు సిబ్బందినికూడా ప్రభుత్వంవారు మంజూరు చేశారు.

రేడియో

జూలై 14 శనివారం

విజయవాడ

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 మద్రాసు (బి) వరె 7-30 మద్రాసు (ఎ) వరె 8 ఆంగ్లమున వా॥.

మ॥ మద్రాసు (బి) వరె 1-30 ఆంగ్లమున వా॥ 1-40 హిందీలో వా॥ 1-50 తెలుగున వా॥ 4 పనితావాణి (బి) టి. సూర్యకుమారి (బి) మహిళా సమాజము వర్తమాన వివాహాలు చర్చ. స్త్రీల పాటలు మోటేటిపదం మూగనోము కథ నిక రచన ఉపాదేవి శుద్ధపని విషయములు.

సా॥ 5-30 వీరాల వెంకటేశ్వర్లు 6 ఆంగ్లమున వా॥ 6-10 స్థానిక ప్రకటనలు వాతావరణము 6-20 ఉభయకుశోపరి గ్రోతల ఉత్తరాలకు జవాబులు 6-30 గ్రామస్థుల కార్యక్రమం దేశ సహజసంపద వినియోగము ఆడవులు ప్రసంగం రకలయెలుగుల గంగ యెంకిపాట విశేషాలు ప్రకటనలు ధరలు వాతావరణము 7 తెలుగున వా॥ గ్రామస్థుల కార్యక్రమం సినిమా సంగీతం (బి) నిర్దోషి. బీదలపాట్లు. బాబుల్ దాన్తా 7-30 హనుమంతుని ప్రణయం హాస్యరూపకము రచన కవికొండల వెంకటరావు 7-45 చిత్రవాణి (బి) ముంతాజ్ మేలా మైసెస్టర్ మంగళి 8. కోటివల్లి ప్రకాశరావు వయొలిన్. 8-20 వీరాల వెంకటేశ్వర్లు. 8-40 కోటివల్లి ప్రకాశరావు వయొలిన్. 9 ఆంగ్లమున వా॥ 9-15 కుంతాల సుబ్రహ్మణ్యం. 9-30 ముగింపు.

మద్రాసు (ఎ)

ఉ॥ 7 స్వాగతము. 7-30 లైలాంబాక్ కృష్ణయ్యర్. 8 ఆంగ్లమున వా॥.

మ. 1 మహిళామండలి కలలుగేయము. సారస్వతలేఖలు.లీలావతి గజితము.ప్రసంగం.సుశీలా వెంకటేశన్, క్లారినెట్ వాద్యసంగీతం. కావ్య పఠనము. 1-30 ఆంగ్లమున వా॥ 1-40 హిందీలో వా॥ 1-50 ఫిలింసంగీతం 2-10(బి) వరె 2-15 హెచ్. వై. నారాయణన్. 2-45 గానమంజరి (బి). 4 (బి) వరె.

సా॥ 5-30 బి. రుక్మిణి వీణ. 6 ఆంగ్లమున వా॥ 6-10 స్థానికప్రకటనలు. వాతావరణము 6.20 పాలఘాట్ కె. ఆర్. ఎస్. మణిఅయ్యర్ 7 గీతమంజరి (బి) లైలామజ్నూ, శ్రీ గణేశ్ మహిమ, అందాజ్. 7-30 తమిళమున ప్రసంగం. 7-45 పాంఘాట్ రామభాగవతార్.గాత్రం తిరుచి బాలసుబ్బరాయలు వయొలిన్. మద్రాసు ఎ. కణ్ణన్ మృదంగం. 9 ఆంగ్లమున వా॥ 9-15 ఆంగ్లమున ప్రసంగం. 9-30 (బి) వరె 10-0 పాశ్చాత్యసంగీతం (బి) 10-30 ముగింపు.

మద్రాసు (బి)

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 ఉదయగానము (బి). చిత్తూరు సుబ్రహ్మణ్యపిళ్లై. ముసిరి సుబ్రహ్మణ్యయ్యర్. 7-30 బాలానందం. నిర్వహణ వ్యావతి కామేశ్వరి, రారందోయ్‌పాట. అక్కయ్య కబుర్లు. పాట. పిల్లి నాటిక. తగ, పాలీడు. పాటకథ. పొడుపుకథలు. తమాషాలు, చిట్టిపొట్టి కబుర్లు. బాలుసింక పాట. 8 (ఎ) వరె.

మ 1. గీతమాలిక (బి). 1-30 (ఎ) వరె. 1-40 ఫిలింసంగీతం (బి) 1-50 తెలుగున వా॥ 2 వేణువు. విలయవిద్వాంసుడు. 2-15 పిల్లల కార్యక్రమం. తమిళమున- 4 పిల్లలకార్యక్రమం. ఆంగ్లమున. 4-30 పాశ్చాత్య సంగీతం (బి).

సా॥ 5-30 (ఎ) వరె 6-20 సాయంసంగీతం (బి) 6-30 గ్రామస్థుల కార్యక్రమం దేశపురహజసంపద వినియోగము. ఆడవులు. ప్రసంగం నవల యెలుగులంగంగ. యెంకిపాట విశేషాలు. ప్రకటనలు ధరలు వాతావరణము 7 తెలుగున వా॥ 7-15 గ్రామస్థుల కార్యక్రమం. సినిమా సంగీతం. నిర్దోషి. బీదలపాట్లు. బాబుల్. దాస్తాన్. 7-30 టూరింగ్ నాటకంపెనీలు. ప్రసంగం. పి. రామానుజంచెట్టి. 7-45 (ఎ) వరె. 9-30 సాత్తూర్ ఎ. జి. సుబ్రహ్మణ్యం. (బి). 9-45 ఆర్. బాలసరస్వతి ఆర్కెస్ట్రానహ. శాస్త్రీయ సంగీతం (బి) వి. వి. కృష్ణయ్యర్, తంజావూర్ లక్ష్మీనారాయణయ్యర్, వెమ్మంగుడి శ్రీనివాసయ్యర్.అరియకుడి రామానుజయ్యంగార్.మధుర మణి అయ్యర్ అలత్తూర్ సోదరులు. 10-30 ముగింపు.

హైద్రాబాద్

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 హిందీలో నేటి కార్యక్రమం సమీక్ష 7.20 కె. శంకరశాస్త్రి. 7-50 భజన. ప్రభావతి ముసారిస్. 8 ఆంగ్లమున వార్తలు. 8-15 మహమ్మద్ సిద్దిక్. 8-30 భజన. సుభాషిణి. 8.45 అయార్ ప్రభావతి ముషారిస్.

మ॥ 12-30 భజనమాలా (బి) 1 రోషనారా: హైదాబాద్ (బి). 1-10 సంగీతమధుర (బి). 1.30 ఆంగ్లమున వా॥ 1-40 ఘంటసాల (బి). 1-50 తెలుగున వా॥

సా॥ 5.30 కన్నడమున కార్యక్రమం. 6 ఆంగ్లమున వా॥ 6-10 స్థానిక ప్రకటనలు 6.20 మహమ్మద్ సిద్దిక్. 6-35 శాస్త్రీయసంగీతం. ప్రభావతిముషారిస్. 6-45 గ్రామసీమ తత్వాలు. జి. వి. స్వామి. 7 తెలుగున వా॥ 7-15 గ్రామసీమ శివాజీచరిత్ర. బుర్రకథ ఎన్. ఎల్. దాస్ పార్టీ. విశేషాలుహార్మోనిట్ ధరలు వాతావరణము. 8.15 ఉర్దూలో ప్రసంగం 8-30 గేయమాల (బి) 9 ఆంగ్లమున వా॥ 9-15 హిందీలో వా॥ 9-30 ఫిల్మీ కహానీ. రికార్డులతోకూర్చినకథ. 10-30 ముగింపు.

మదరాసు ధరలు

మదరాసు, జూలై 13.

బంగారం-వెండి నేటి మధ్యాహ్నం 1 గంటకు నవకరణ 1-8 ఎడ్వర్డుబొమ్మ పేల్చుటాక్సుతోనవరు. 77.12-0 పెట్టాంగారు తులం 114-8.0 మూన బంగారు 112.0-0 పీనవెండి తులం 100-8 (రెడి) 199.0-0 వెండి తులం 1-8 2-0-6

వేరుశెనగ (531 పౌ 1-8 ఎక్సుపోస్టు గిడ్డంగులు పెషిన్ . పేల్చుటాక్సుతో సహా) కొత్తది.

కారమాండల్ 205, 210

వేరుశనగనూనె ఎక్సుపెల్లర్ టిలో 3% నానువర్ (500 పౌ.) రు. 415-0-0-416

కొబ్బరి నూనె (37½ పౌనుల గల డబ్బా) ఒకటి-

క్వీలాన్ (ఎమ్. ఎస్. బ్రాండ్) రు. 40.0-9

కాలికట్ రు. 40-0-9.

అముదం

500 పౌనుల గల డబ్బాలు ఒకటికి

"తిరుపత్తూర్" రు. 530.0- 0

తిరసాపాపేట" రు. 540- 0-0

పంచదార

"మోతిఫారి రు. 108-12-1

హైదరాబాదు (ఉస్మాన్‌గంజ్) మార్కెటు ధరలు

(నష్టయిదాడు గుబ్బా బుర్రయ్య గారి వెంకటేశం)

హైదరాబాదు, జూలై 12: బంగారం తులం 18 132-0-0 ; వెండి 100 కు 225.0-0.

పల్లా ఒకటికి పసుపు 80-100 పెద్దలు 66-0-0. కందులు 55-56; మినుములు 83-0-0 లంకలు 62-0-0 తులవలు 49-0-0 కందిపప్పు 73-0-0 కందిపప్పు విప్పరి 68-8-0, 69 పెసరపప్పు 85-0-0 మినపపప్పు 122-0-0 వేరుశెనగపప్పు 115.0-0 అముదాలు 103 చింతపండు 40-55.0-0; మిర్చి 175-200 జీలకర్రలు 69-0-0 దనియాలు 16 తేర్లమణుగు 35-0 0 ఆవాలు: 15-16-8.0

క్రీడారంగం

ప్రెసిడెన్సీ ఫుట్‌బాల్ టూర్నమెంటు

మద్రాసు, జూలై 12: ప్రెసిడెన్సీ ఫుట్‌బాల్ టూర్నమెంటునందు నిన్న సాయంకాలం శివాజీ మెమోరియల్ ఫుట్‌బాల్ క్లబ్బుజట్టు, మూన్‌లైట్ లెదర్ వర్క్సు ఫుట్‌బాల్ క్లబ్బు జట్టును ఓడించింది. శివాజీ క్లబ్బుజట్టు 3 గోలులు, మూన్‌లైట్ క్లబ్బుజట్టు ఒక గోలు చేసినవి.

వెల్లింగ్టన్‌కప్ హాకీ

వెల్లింగ్టన్‌కప్ హాకీ టూర్నమెంటునందు బుధవారం సాయంకాలం గవర్నమెంటు ఆటోమోటైల్సుజట్టు, మద్రాసు యునైటెడ్ క్లబ్బు జట్టును క్వార్టరు ఫైనల్సులో ఒక గోలు చేసి ఓడించినది. ఈ రెండు జట్టులకు లోగడ 'డ్రా' అయి ఉన్నది. ఆటోమోటైల్సుజట్టులో గోవిందస్వామి గోలు చేసెను.

బొంబాయి బాడ్మింటన్ టూర్నమెంటు

బొంబాయి, జూలై 11: ఇండియా క్రికెట్‌క్లబ్బు బాడ్మింటన్ ఛాంపియన్ షిప్పు టూర్నమెంటునందు నేడు జరిగిన ఆటల ఫలితము లిట్లున్నవి: జూనియర్ సింగిల్సు సెమీ ఫైనలులలో ఎన్. మోతీభాయ్ పటేల్, బి. గోపాల్‌ను ఓడించాడు. స్త్రీలు సింగిల్సు సెమీ ఫైనల్సునందు మిసెస్ ఎం. కె. లోతవాలా, మిస్ ఎన్. దేవధార్‌ను ఓడించెను.

పురుషులు సింగిల్సు క్వార్టరు ఫైనల్సునందు హెచ్. ఫెరీరా. జి. ఎల్. లేవిని ఓడించాడు.

పురుషులు డబుల్సు క్వార్టర్ ఫైనల్సునందు ఎం. కె. భోపార్కార్, ఎం. ఎస్. పాటిల్‌లు పి. ఎస్. నీలకాంత్, డి. ఎస్. కుమానాలను ఓడించారు.

మిక్స్‌డ్ డబుల్సు క్వార్టరు ఫైనల్సునందు దేవేందర్ మోహన్, మిస్ బి. సర్దానాలు బి. భగవత్, మిస్ ఐ. చాండేలను ఓడించారు.

కర్నూలు చెన్నను టూర్నమెంటు

కర్నూలు, జూలై 8: కర్నూలు యునైటెడ్ క్లబ్బువారు జరిపించుచున్న చెన్నను టూర్నమెంటులో సెమి ఫైనల్సునందు అయిజయా జట్టు శేషగిరిరావు జట్టును ఓడించారు. రెండవ సెమి ఫైనలులో యం. ఇ. రామమూర్తి జట్టు సీమానురి జట్టును ఓడించారు.

చీరాల, జూలై 8: స్థానిక బాలికా పాఠశాలలో యీ ఏడాదినుండి రన ఫారం తరగతులు ఆరంభించారు.

పశువైద్య కళాశాల

మదరాసు, జూలై 12: పశువైద్య కళాశాలలో బి. వి. యస్. సి. డిగ్రీ, ఇన్‌స్పెక్టర్సు తరగతులలో విద్యార్థులను తీసుకొను సందర్భమున లోగడ వుత్తర్వులను మారుస్తూ యికముందు షెడ్యూలు జాతులు, రాష్ట్రేతర విద్యార్థులకు స్థానములను ప్రత్యేకించి ప్రాంతముల వారీగా విద్యార్థుల నిర్ణయం జరగాలని ప్రభుత్వమువారు వుత్తర్వు చేశారు.

రాష్ట్రంనుండి 70 రాష్ట్రేతరము నుండి 10 మందిని ఎంచుటకు ఇద్దరు సభ్యులతో ఒక సెలెక్షన్ కమిటీని ఏర్పాటు చేశారు.

"బౌస్కర్"
(Bauscher)
(జర్మనీలో తయారుచేయబడినది)
క్రూడ్ ఆయిల్ ఇంజన్లు
10/14 హెచ్. పి.
* కోల్డు స్టార్టు
* హారిజాంటల్
* డబుల్ ఫ్లైవీల్
* ఫోర్ స్ట్రోక్
* వాటర్ కూల్డు
రెడీ స్టాకు
ట్రాన్సు - ఓషనిక్ లిమిటెడ్,
1/168, మౌంట్ రోడ్డు, మద్రాసు - 2.
'ఫోన్': 86358 : : 'Grams' "Cinaeco"



వ్యాపారం మీద గాని, కలవటకు గాని మీదు న్యూయార్కుకు, లేదా యితర అనేక ముఖ్యమైన అమెరికన్ పట్టణాలలో దేనికైనను ప్రయాణం చేయవచ్చును. అట్టి సందర్భంలో బొంబాయినుండి సరాసరి అమెరికాలో యే ముఖ్యమైన కేంద్రానికిగాని ఒక టికెట్టు కొని ఒక విమానం మీద ప్రయాణం చేయగలగటానికి వీలైన పద్ధతిని ప్రపంచంలో టిడబ్లియువీ విమానం ఒక్కటే. టిడబ్లియువీ విమానం మహావేగంగా నడచును. హాయిగా నుండు 4 యింజన్ల విమానం. అనగా మీ సౌకర్యంకోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకొనబడును. నమ్మకమైనది. సకాలంలో గమ్యస్థానం చేరవచ్చును.
మీ ట్రావెల్ ఏజంటును చూడండి లేదా దిగువచోట్ల టిడబ్లియువీ ఆఫీసులో వివరించండి.
బొంబాయి : టాజ్‌మహల్ హోటల్, ఫోన్: 35041-2
మద్రాసు : 26 మౌంట్ రోడ్డు. ఫోన్: 84166
ఢిల్లీ : ప్రతాప్ బిల్డింగ్, కనాట్ సర్కస్.
కలకత్తా : 23 పార్కు వీధి
కరాచి : 34 జీనాజ్ మన్షన్, మూర్ లియోడ్ రోడ్డు. ఫోన్: 3123
మీరు దీన్ని నమ్మవచ్చును.
TWA
TRANS WORLD AIRLINES
(INCORPORATED WITH LIMITED LIABILITY IN THE U.S. OF AMERICA)
U.S.A. • EUROPE • AFRICA • ASIA
LAS. (B)



టెస్లా వారి రేడియో నిధినిలయమునుండి
వెలువడిన
సింఫోనీ
ప్రశస్తమై నమ్మకమైన రిసీవర్ల
ఉత్తమశ్రేణిలో నాల్గవది
.6 ప్రయోజనముల వాల్వులతో చేయబడిన ఎసి సెట్టు. విస్పష్టముగా వినిపించుటకు సులభమైన బ్యాండ్‌స్ప్రెడ్ ట్యూనింగు. స్టేషన్ పేర్లతో వెలుగు కనబడు డయలు.
టెస్లా సింఫోని
ఇపుడు మీరు 4 గొప్ప మాడల్సునుండి ఎన్నుకోవచ్చును. ప్రతీది ఖరీదులో శ్రేష్టమైనది.
టెస్లా లార్గో
6 ప్రయోజనముల వాల్వులతో 8 వాల్వుల శబ్దగ్రహణ మీద నొక్కు ట్యూనింగు. ఎ. సి. మెయిన్సుమీద పనిచేయును.
టెస్లా వయలిన్
8 ప్రయోజనములు గల 7 వాల్వుల శబ్దగ్రహణం. పోత పోసిన ప్లాస్టిక్ పెట్టెలో అమర్చబడినది. ఇది ఎసి/డిసి మెయిన్సుమీద పనిచేయును.
టెస్లా ఏరీ
5 ప్రయోజనముల గల వాల్వు ఏసి రిసీవరు. వాల్‌నట్ పెట్టెలో అమర్చబడినది. ఎంపిల్ లోను మీటర్లలోను కాలిబ్రేట్ చేయబడిన యిండియన్ డయల్.
మీరల్సు టెస్లాను వినియోగించండి. దానికిమీరు సంతోషిస్తారు.
ANY TIME - ANYWHERE WITH TESLA
అన్ని మోడల్సులోను ఎక్స్‌టెన్షన్ స్పీకర్సుకు, గ్